RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 116 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | ఆదివారం,అక్టోబర్,26,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 116 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Sunday,October,26,2025 | PAGES : 8 RS : 4 /- |




## హైదరాబాద్‌లో కుండపోత..
### భారీగా ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** నగరంలో పలు చోట్ల భారీ వర్షం కురుస్తోంది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజా గుట్ట, సోమాజీగూడ, ఖైరతాబాద్, లక్డీకపూల్, అమీ ర్‌పేట్, ఎస్ఆర్ నగర్, సనత్‌నగర్, మోహిదీపట్నం, అత్తా పూర్, ఆరాంఘర్, కూకట్‌పల్లి, మూసాపేట్, బాలాన గర్‌లో కుండపోతగా వర్షం పడుతోంది. భారీ వర్షం కారణంగా నగర జీవనం ఒక్కసారిగా స్తంభించిపోయి ంది. పలు ప్రధాన రహదారులన్నీ జలమయమై.. కిలోమీ టర్ల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై వర్షపు నీరు భారీగా చేరడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి.

# ఢిల్లీలో కొనసాగుతున్న సీయం రేవంత్ పర్యటన

న్యూఢిల్లీ,అక్టోబర్,25:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది.శనివారం ఏఐసీసీ కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించినట్లు సమాచారం. డీసీసీ అధ్యక్షుల నియామకంపై నేషనల్ అబ్జర్వర్లతో వన్‌టు వన్ మీటింగ్ నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ నెలాఖ రులోగా తెలంగాణలో కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుల నియామకాలు చేపట్టనున్న విషయం తెలిసిందే. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఏఐసీసీ నేత కేసీ వేణుగోపాల్ తో భేటీ అయ్యారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, వంశీచంద్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ పాల్గొన్నారు. రాష్ట్ర రాజకీయ పరిణామాలపై ఈ భేటీలో చర్చ జరిగినట్లు సమాచారం.






ఐక్యరాజ్యసమితి పనితీరును

## తప్పుపట్టిన జైశంకర్

న్యూఢిల్లీ,అక్టోబర్,25: ఐక్యరాజ్యసమితి పనితీరును విదేశాంగ మంత్రి జైశంకర్ తప్పుపట్టారు. యునైటెడ్ నేషన్స్‌పై తీవ్ర విమర్శలు చేసిన ఆయన.. ఆ సంస్థ గ్రిడ్‌లాక్ అయ్యిందన్నారు. ఏకప క్షంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రాతినిధ్యం మరిచిపోయిం దన్నారు. ఉగ్రవాదం, ప్రపంచ ప్రగతిపై నిర్ణయాలు తీసుకో వడం విఫలమైన ఆ సంస్థ తన విశ్వాసాన్ని కోల్పోయినట్లు పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన యూఎన్ 80వ సంబరాల్లో పాల్గొని ఆయన ప్రసంగించారు.



ఇంటర్ విద్యావిధానంలో

## కొత్త మార్పులు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం ప్రభుత్వ విద్య బలోపేతానికి అనేక చర్యలుచేపడుతోంది. ఇప్పటికే పాఠశాల విద్యలో అనేక మార్పులు చేసింది. హాజరు శాతం పెంచేలా ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ప్రవేశపెట్టింది. ఉపాధ్యాయుల డుమ్మాకు చెక్ పెట్టింది. ఇంటర్మీడియెట్‌లోనూ సంస్కరణలు మొదలు పెట్టింది. ఇప్పటికే పెరెంట్ టీచర్ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించింది. తాజాగా ప్రాక్టికల్ పరీక్షలు ఫస్ట్ ఇయర్ నుంచే అమలు చేయాలని నిర్ణయించింది. ఎంపీసీ గ్రూప్‌లో భౌతిక, రసాయనశాస్త్రాల ప్రాక్టికల్స్‌కు 15+15 మార్కులు ఉంటాయి. బైపీసీ గ్రూప్‌లో నాలుగు సబ్జెక్టులకు 120 మార్కులు.. వాటిని కూడా సగం, సగం పద్ధతిలో కేటాయిస్తారు.


# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం
## డీసీపీపై దాడికి యత్నించిన దొంగలు



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** నగరంలోని చాదర్‌ఘాట్‌లో కాల్పుల కలకలం రేగింది. చైన్ స్నాచింగ్ పాల్పడుతున్న దొం గలను సౌత్ ఈస్ట్ డీసీపీ చైతన్య పట్టుకునేందుకు యత్నించగా.. డీసీపీపై దొంగలు కత్తితో దాడికి యత్నించారు. తోపులాటలో డీసీపీ గన్‌మెన్ కిందపడిపోయారు. ఈ క్రమంలో గన్‌మెన్ నుంచి వెపన్ తీసుకుని దొంగలపై డీసీపీ చైతన్య కాల్పులు జరిపారు. దొంగలపై డీసీపీ చైతన్య రెండు రౌండ్ల కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఇద్దరు దొంగల్లో ఒకరికి గాయాలు కాగా, నాంపల్లి ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. ఇద్దరు దొంగల్లో ఒకరికి గాయాలయ్యాయని.. డీసీపీతో పాటు మిగతా సిబ్బంది క్షేమంగా ఉన్నారని తెలిపారు. చాదర్ ఘాట్‌లోని కాల్పులు జరిగిన ప్రాంతాన్ని సీపీ సజ్జనార్ పరిశీలించారు. కాల్పుల్లో చైన్ స్నాచర్ ఒమర్ ఛాతి, భుజంపై గాయాలయ్యాయి. ఒమర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. బంజారాహిల్స్ కేర్ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు చైన్ స్నాచర్లు పాతబస్తీకి చెందిన పాత నేరస్తులుగా పోలీసులు గుర్తించారు. ఒమర్‌పై 25 కేసులు ఉన్నాయని.. రౌడీషీట్ కూడా ఉందని సీపీ సజ్జనార్ తెలిపారు.

# బెంగళూర్-హైదరాబాద్ హైవేపై త్రుటిలో తప్పిన ప్రమాదం..

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** కర్నూలు బస్సు ప్రమాదం యావత్ తెలుగు రాష్ట్రాలను దిగ్భ్రాంతికి గురి చేసింది. చిన్నటేకూరు వద్ద బస్సు బైకును ఢీకొట్టడంతో ఘోర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న వ్యక్తితో పాటు బస్‌లో ఉన్న ప్రయాణికుల్లో 19 మంది మరణించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైంది. బస్సు ఇంధన ట్యాంకర్‌ను బైక్ ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగింది. దీంతో బస్సు పూర్తిగా దగ్ధమయ్యింది. ఈ ఘటన తర్వాత ప్రైవేట్ ట్రావెల్స్ ఓవర్ స్పీడ్, సరైన ప్రమాణాలు పాటించకపోవడంపై మరోసారి చర్చ మొదలైంది. ఇదిలా ఉంటే, బెంగళూర్-హైదరాబాద్ హైవేపై ఒక వాహనదారుడు త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్న వీడియో వైరల్ అవుతోంది. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో వాహనం డాష్ కెమెరాలో రికార్డ్ అయింది.



## జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర సాగాలి

### లేదంటే అదే నిర్లక్ష్యంతో పాలన సాగిస్తారు
### పార్టీలో చేరిన వారితో
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లలో కేసీఆర్‌ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏమి చేశారని నిలదీశారు. రాష్ట్రంలో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కేటీఆర్ అన్నారు. జూబ్లీ హిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని చెప్పారు. మోసాన్ని మోసం తోనే జయించాలని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షుడు తోట మహేష్ ముదిరాజ్, తన అనుచరులతో కలిసి శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తోట మహేష్‌తో పాటు ఆయన అనుచరులకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరంమీడియాతో కేటీఆర్ మాట్లాడారు.



గొడవలు లేకుండా ఉంటాయా..

## కొండా కొత్త లాజిక్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మంత్రుల మధ్య గొడవలు అనేవి సర్వ సాధారణంగా మారిపోయాయి. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వివేక్ వెంకటస్వామి, దుద్దిల్ల శ్రీధర్ బాబు మధ్య ఇటీవల విభేదాలు చోటుచేసుకున్నాయి. ఒకరిద్దరు మంత్రులు అయితే బహిరంగంగానే విమర్శలు చేసుకున్నారు. చివరికి క్షమాపణలతో ఆ అంకం ముగిసిపోయింది. ఆ తర్వాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ కొండా సురేఖ అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది. మేడారం అభివృద్ధి పనుల కాంట్రాక్ట్ విషయంలో వీరిద్దరి మధ్య విభేదాలు ఏర్పడ్డాయని తెలుస్తోంది.కొండా సురేఖ ఓఎస్‌డి సుమంత్ ను అరెస్ట్ చేయడానికి ఏకంగా తెలంగాణ పోలీసులు ఆమె ఇంటికి వెళ్తే.. సురేఖ కుమార్తె సుస్మిత అడ్డగించారు. అంతేకాదు ముఖ్యమంత్రి రేవంత్, ఇతర మంత్రులపై ఆమె తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఒకానొక దశలో ఓ సిమెంట్ కంపెనీ వ్యవహారంలోనే ఇదంతా జరిగిందని.. సుమంత్ ను ఎలా అదుపులోకి తీసుకుంటారని సుస్మిత ప్రశ్నించింది. మంత్రుల మధ్య విభేదాలు ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి ఆయుధంగా మారాయి. దీంతో తమ అనుకూల మీడియా, సోషల్ మీడియా ద్వారా భారత రాష్ట్ర సమితి విపరీతంగా నెగిటివ్ ప్రచారం చేసింది. దీనివల్ల అధికార కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికర వాతావరణ ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు. పరిస్థితిని సద్దుమణిగించారు.ఇప్పుడిక కొండా సురేఖ నేరుగా రంగంలోకి వచ్చి.. ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పారు. అంతేకాదు కుటుంబం అన్నాక గొడవలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు.

అమరులకు..ఉద్యమకారులకు

## తీరని అన్యాయం

- గత పదేళ్లలో వారికి సరిగా ఉద్యోగాలు ఇవ్వలేదు
- వారిని ఆదుకోవడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం
- అంతర్గతంగా తాను కొట్లాడినా న్యాయం జరగలేదు
- జాగృతి జనంబాట ప్రారంభంలో కవిత భావోద్వేగం

**హైదరాబాద్,,తెలంగాణ దిశ :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావోద్వేగానికి లోనయ్యారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించు కుంటూ అమరుల స్థూపానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యమకా రుల కోసం పోరాడలేకపోయామని, అమరవీరుల కుటుంబాలకు అనుకున్నంత న్యాయం చేయలేక పోయామని భావోద్వేగానికి లోనయ్యారు. ఉద్యమకారులకు న్యాయం జరిగేవరకు పోరాడనందుకు బహిరంగ క్షమాపణ చెప్పారు.



# ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్స్ కోసం దేశ వ్యాప్త ఉద్యమం

## - వికలాంగుల చట్టాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం
## - ఎన్ పిఆర్ డి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరన్





**ఏఎస్ రావునగర్, అక్టోబర్ 25 :** వికలాంగులకు ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ సాధన కోసం దేశ వ్యాప్త ఉద్యమం చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరన్ హెచ్చరించారు. ఎన్ పిఆర్ డి కేంద్ర కమిటీ సమావేశాల సందర్భంగా కమలానగర్ లోని ఎన్ వి భాస్కర్ రావు భవన్ లో వికలాంగుల విద్యా – ఉపాధి, చట్టాల అమలు అనుభవాలు అనే అంశంపై జాతీయ సదస్సు రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకట్ అధ్యక్షతన జరిగింది. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక గురించి మాట్లాడుతున్న నరేంద్ర మోడీ ఒకే పెన్షన్ కోసం ఎందుకు మాట్లాడడం లేదని అన్నారు.దేశంలో వికలాంగులు అనేక సమస్యలతో సతమతమవుతుంటే కేంద్రం ఎందుకు స్పందించడం లేదని అన్నారు. వికలాంగుల పట్ల కొనసాగుతున్న వివక్షత, అసమానతలను నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో 25 శాతం వికలాంగులకు అదనంగా ఇవ్వాలని చట్టంలో ఉంటే ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. వికలాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత ప్రభుత్వాలకు లేదా అని అన్నారు. సుగమ్య భరత అభియాన్ పథకం అమలులో కేంద్రం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ నినాదానికే పరిమితం అవుతుందని అన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థల్లో స్పెషల్ టీచర్స్ లను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2012 నుండి కేంద్ర ప్రభుత్వం ఇందిరా గాంధీ నేషనల్ డిసబుల్డ్ పెన్షన్ కేవలం 300 రూపాయలే ఇస్తుందని అన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం వాటా 5000 లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలలో 4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్నా బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిధుల కోత విధిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రయివేట్ పరం చేసి వికలాంగుల రిజర్వేషన్లను తీసి వేయాలని కుట్రలు చేస్తుందని అన్నారు. పోరాడి సాధించుకున్న వికలాంగుల చట్టాలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యాన్ని తిప్పికొడతామని అన్నారు.ఎన్ పిఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అడివయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వికలాంగుల కార్పొరేషన్ బలోపేతం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా 2023 లో ప్రభుత్వం విడుదల చేసిన జీవో 34 ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్న పెన్షన్ ఎందుకు పెంచడం లేదని అన్నారు. పెన్షన్లు పెంచకుండా పెన్షన్లు రద్దు చేసే హక్కు ప్రభుత్వానికి ఎక్కడిదని అన్నారు. స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ పిఆర్ డి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టి. వరమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో స్పెషల్ టీచర్స్ నియమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అవసరమైన చర్యలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న స్పెషల్ టీచర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఆర్. వెంకటేష్, ఉపాధ్యక్షులు యశోద, కాశప్ప, ఉపేందర్, అరిఫా, మధుబాబు, సహాయ కార్యదర్శులు రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రమోహన్, ప్రకాష్, దుర్గ, కవిత, భాగ్యలక్ష్మి,బాలయ్య, నరసింహులు, ప్రభుస్వామి, లలిత, షాయిన్ బేగం, రమేష్, మల్లేష్,యాదయ్య, నగేష్, వెంకన్న, రాజు, లక్ష్మి పతి, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీటి శుద్ధి కర్మాగారం (ఎస్ టిపి) నిర్మాణం నిలిపివేయాలి

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన ఉప్పల్ డివిజన్ వాసులు



**ఉప్పల్, అక్టోబర్ 25, (తెలంగాణ దిశ) :**హనుమాన్ ఆలయం ఉప్పల్ భాగాయత్ వెనుక మంజూరైన ఎస్ టిపి ప్లాంట్ ను మరో చోట నిర్మించాలని కోరుతూ నాలుగు కాలనీల ప్రతినిధులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి సమర్పించడంలో కోరారు. శనివారం డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ మేరకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఉప్పల్ భగయత్‌లోని హనుమాన్ ఆలయం సమీపంలో జలమండలి మంజూరు చేసిన మురుగునీటి శుద్ధి కర్మాగారం నిర్మాణంపై కుర్మా నగర్, ఉప్పల్ హిల్స్, లక్ష్మీ నరసింహ నగర్, సమదాన్ సొసైటీ నివాసితులు తీవ్రమైన అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ఈ నాలుగు కాలనీలకు ఈ ప్రదేశం దగ్గరగా ఉందిని, ఇక్కడ 1997 నుండి దాదాపు సుమారు రెండు వేల కుటుంబాలు నివసిస్తున్నాయని వారు వివరించారు. ఈ నివాస మండలంలో ఎస్ టిపి ఏర్పాటు వల్ల దుర్వాసన వస్తుందని, బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతుందని, గాలి, పర్యావరణ కాలుష్యం సంభవిస్తుందని, తద్వారా నివాసితుల ఆరోగ్యం, శ్రేయస్సుపై ప్రభావం చూపుతుందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేశారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం ఇంటింటి పాదయాత్ర

## - మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు







**జూబ్లీహిల్స్, అక్టోబర్ 25, (తెలంగాణ దిశ) :**జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, స్టార్ క్యాంపెనర్, గోషామాయిల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మొగిలి సునీత రావు పాల్గొన్నారు. పాదయాత్రలో భాగంగా ఇంటింటి ప్రచారం దత్తాత్రేయనగర్, సీతానగర్, షేక్‌పేట్ ప్రాంతాల్లో జరిగింది. ప్రజల నుండి విశేషమైన స్పందన లభించిందని రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు తెలిపారు. సునీత రావు మాట్లాడుతూ యువ నాయకుడు నవీన్ యాదవ్ పార్టీకి కట్టుబడి, ప్రజలతో మమేకమై పని చేస్తున్న యువకుడన్నారు. అధిష్టానం యువతను ముందుకు తీసుకెళ్లేందుకు ఇలాంటి నిబద్ధతగల నాయకులకు అవకాశం ఇవ్వడం సంతోషకరమని అన్నారు. నవీన్ యాదవ్ నాయకుడిగా కాకముందే సేవతత్వంతో పనిచేస్తూ బస్తీలలో ఏ సమస్య వచ్చినా పరిష్కారం అయ్యేవరకు కృషి చేస్తూ ప్రజల్లో విశ్వాసం నింపారని అన్నారు. ఇలాంటి యువతే రేపటి తెలంగాణకు ఆశావాహ శక్తి అని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం మద్దతు ఇవ్వాలని పిలుపు నిచ్చారు. ప్రజల కోసం పనిచేసే వ్యక్తే నిజమైన ప్రజానాయకుడన్నారు. సేవే నాయకత్వానికి మూలమైన నవీన్ యాదవ్ ప్రజాభిమానం గెలుస్తారని అన్నారు. యువత చేతిలో మార్పు సాధ్యమని, యువకుడైన కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి అని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు సంబంధించిన మహిళ అధ్యక్షురాలు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, సికింద్రాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ సంబంధించిన వివిధ నియోజకవర్గాలకు చెందిన బ్లాక్, మండల, బూత్, అధ్యక్షురాలు, పార్టీ కేడర్‌లు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు విక్టరీ జ్యూస్ లు ఆయనకు జ్ఞాపికను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

– (మల్లాపూర్, తెలంగాణ దిశ)

# ఘనంగా కాంగ్రెస్ నేత మందుముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు







**నాచారం, అక్టోబర్ 25, (తెలంగాణ దిశ) :**కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఉప్పల్ లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాచారం డివిజన్ వివిఎస్ పిఆర్ యువసేన కాంగ్రెస్ సైన్యం ఆధ్వర్యంలో పరమేశ్వర్ రెడ్డిని గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వసునూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరమేశ్వర్ రెడ్డి నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మామిడాల సంతోష్ రెడ్డి, నర్సింగ్ రావు, షరీఫ్ ఉద్దిన్, సునీల్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఉమ, గోలి శ్రీనివాస్ రెడ్డి, నరేష్, ఎర్రకుంట నరేష్, సుధాకర్ రెడ్డి, అజీమ్, రేవంత్, ఫిరోజ్, జపార్, పద్మ, రామారావు, రియాజ్, నిజాం, సద్దాం ఉశిన్, నహీం, ప్రవీణ్ గౌడ్, ప్రవీణ్, శ్రీధర్, నవీన్, శంకర్, హరి, అశోక్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నేత మందుముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు







**ఏఎస్ రావునగర్, అక్టోబర్ 25, (తెలంగాణ దిశ) :**కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఉప్పల్ లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో పరమేశ్వర్ రెడ్డిని గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ పరమేశ్వర్ రెడ్డి నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను పరిష్కరించుకొని భారీ బెలూన్ ఎగర వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ముదిగొండ లింగస్వామి, తాడూరి అనిల్ కుమార్, భద్రగామ నరసింహ, సిహెచ్ బాల నరసింహ, సుబ్బు, ఎస్ఎం. సాహెబ్, ఎస్ కె. సలీం, ఎస్ఎం. ఫీరా, ఉమానాయక్, ఎస్ కె అల్లా బక్షి, జిఎస్ఎన్. రావు, ఎస్.కె దస్తగిరి ఎండి. జానీ, ఎస్ఎం. సుభాన్, సయ్యద్ రహమతుల్లా, ఎస్.కె ఖరీమ్, తాడూరి ఉషారాణి, సునీత, సంధ్య, విజయలక్ష్మి, రాణి, లక్ష్మీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**మల్లాపూర్, అక్టోబర్ 25, (తెలంగాణ దిశ) :**కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మల్లాపూర్ డివిజన్ నెహ్రు నగర్ లో ఘనంగా నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి శ్రావణి గౌడ్ ఆధ్వర్యంలో కాలనీలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ వైస్ ప్రెసిడెంట్ మొసలి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మల్లాపూర్ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు జోష్ విక్టర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోయలకొండ రాజేష్, మల్లాపూర్ ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు బాలరాజు, రాహుల్, యూత్ కాంగ్రెస్ మల్లాపూర్ ఉపాధ్యక్షులు రింకు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు సోనీ, నజ్మా,ఇష్రాత్ బానో, నీరజ, కవిత, కాంగ్రెస్ నాయకులు యాసీన్, కృష్ణ, అజీమ్, సాయి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో గులాబీ జెండా ఎగరవేస్తాం

## - బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి





**జూబ్లీహిల్స్, అక్టోబర్ 25, (తెలంగాణ దిశ) :**జూబ్లీహిల్స్ లో గులాబీ జెండా ఎగరవేస్తామని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం బోరబండ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో టిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బోరబండ డివిజన్ లోని క్లస్టర్ – 2 బూత్ నెంబర్ 333, 322 లో స్వరాజ్ నగర్, బంజారానగర్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీ నారాయణ, నర్సిరెడ్డి, స్థానిక బూత్ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# పాపం చిన్నారులు

చూస్తూ చూస్తూ విషాన్ని ఎవరూ తాగరు. ఎదుటివారు తాగాలని కూడా కోరుకోరు. కానీ మన ప్రభుత్వాలు అలా చూస్తూ ఇక ఉండిపోయాయి. సిరప్ రూపంలో ఉన్న విషం తాగుతుంటే నిశ్శబ్దాన్ని నటించాయి. ఫలితంగా చాలా మంది పిల్లల ప్రాణాలు గాలిలోఎ కలిసిపోయాయి. ఈ వ్యవహారంలో ప్రభుత్వానిది సింహభాగం తప్పుంటే.. తయారుచేసిన కంపెనీ, రాసిన వైద్యులు ఈ దారుణంలో పాలుపంచుకున్నారు ప్రస్తామన దేశ వ్యాప్తంగా ఇప్పుడు కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ గురించి విపరీతమైన చర్చ నడుస్తోంది. ఎందుకంటే ఈ సిరప్ తాగి మన దేశ వ్యాప్తంగా 15 మంది చిన్నారులు బలయ్యారు. వీరంతా కూడా ఐదు సంవత్సరాలలోపు వారే. కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ లో ప్రమాదకరమైన రసాయనాలు ఉన్నాయి. వాస్తవానికి దగ్గు మందులు రసాయనాలు కలపడం నిషేధం. కానీ ఆ కంపెనీ ఆ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కింది. అంతేకాదు అడ్డగోలుగా కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ లు విక్రయించింది. వైద్యులకు తాయిలాలు ఎర వేసి కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ ను పిల్లలు తాగేలా చేసింది.మొదట్లో కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ తాగిన పిల్లలు బాగానే ఉన్నారు. ఆ తర్వాత అందులో ఉన్న రసాయనాలు వారి శరీరాల మీద ప్రభావం చూపించడం మొదలుపెట్టాయి. దగ్గు తగ్గడం మాట అటు వంచితే.. చివరికి వారి ప్రాణాలు పోయాయి. 2022లో మన దేశం నుంచి కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ గాంబియా దేశానికి ఎగుమతి అయ్యాయి. అక్కడ దాదాపు డజన్ మంది పిల్లలు చనిపోయారు. అయినప్పటికీ ఆ దారుణం నుంచి మన దేశం పాఠాలు నేర్చుకోలేదు. దీనికి తోడు ఔషధాల తయారీలో వ్యవస్థాపరమైన లోపాలు ప్రజల ప్రాణాలను ఎలా తీస్తున్నాయో ఈ ఉదంతం బయటపెట్టింది. దీనిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ నిర్వహించాలని సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలైంది.కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ విషయంలో అడుగడుగున ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తోంది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ కంపెనీకి విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చింది. అధికారులు కూడా తనిఖీలు నిర్వహించడం విఫలమయ్యారు. కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ ను తమిళనాడు రాష్ట్రానికి చెందిన శ్రీ సన్ అనే కంపెనీ తయారు చేసింది. ఈ కంపెనీ నిబంధనలు పాటించకపోగా.. ప్రమాదకర రసాయనాలను కలిపింది. వీటివల్ల చిన్నారుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ రసాయనాల వల్ల చిన్నారులు మెల్లిమెల్లిగా మరణానికి దగ్గరయ్యారు. పిల్లల ప్రాణాలు పోవడంలో అధికారులు, ప్రభుత్వం, శ్రీ సన్, వైద్యులు అందరూ భాగస్వాములేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఆ కంపెనీ పై చర్యలు తీసుకొని.. చనిపోయిన పిల్లల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయికలుషితమైన కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ కారణంగా సుమారు 20 మంది పిల్లలు మరణించిన తరువాత డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. ఔషధ ఉత్పత్తుల కోసం కఠినమైన పరీక్షా ప్రోటోకాల్‌లను అమలు చేయాలని సూచించింది. ముడి పదార్థాలు, తుది ఉత్పత్తులు రెండింటినీ క్షుణ్ణంగా బ్యాచ్ పరీక్ష చేయడం, డ్రగ్స్ నిబంధనల ప్రకారం భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉండటం, ఆమోదించబడిన విక్రేతల నుండి ప్రత్యేకంగా పదార్థాలను సోర్సింగ్ చేయడం అత్యవసరమని రెగ్యులేటర్ పేర్కొంది.చింద్వారా జిల్లాలో బాధిత పిల్లలు తీసుకున్న కోల్డ్రిఫ్ సిరప్‌లో ప్రమాదకరమైన స్థాయిలో డైథిలిన్ గ్లైకాల్ ఉందని, దాదాపు 500 రెట్లు ఎక్కువగా ఉందని దర్యాప్తులో తేలింది. మూత్రపిండాల వైఫల్యానికి కారణమయ్యే ఈ విషం కనీసం ఆరుగురు పిల్లలను తీవ్ర అనారోగ్యానికి గురిచేసింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఇవ్వడానికి అనుమతి లేనప్పటికీ, సిరప్ పెద్ద స్థాయిలో విక్రయించారు.పిల్లల మరణాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం కావడంతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇద్దరు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను, ఒక డిప్యూటీ డైరెక్టర్‌ను సస్పెండ్ చేసి, నిర్లక్ష్యంగా వ్యవహరించారనే అభియోగంతో రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్‌ను బదిలీ చేసింది. ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశారు. తమిళనాడుకు చెందిన దగ్గు సిరప్ తయారీదారుపై కేసు నమోదు చేశారు. అదనంగా చింద్వారా పిల్లల వైద్యుడు డాక్టర్ ప్రవీణ్ సోని అరెస్టు చేయబడ్డాడు, అతని కుటుంబ క్లినిక్‌ను సీల్ చేశారు. అయితే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అతన్ని సమర్థించింది, మూల కారణం ఔషధ కంపెనీ లోపాలు, ఔషధ పర్యవేక్షణలో వ్యవస్థాగత బలహీనతలు అని పేర్కొంది.డ్రగ్స్ రూల్స్‌లోని 74(ఇ), 78(ఇ)(తితి) నిబంధనలను ప్రస్తావిస్తూ.. తనిఖీ సమయంలో ప్రతి బ్యాచ్ ఔషధాన్ని పర్యవేక్షించడం, తయారీదారులు వివరణాత్మక పరీక్ష రికార్డులను నిర్వహించేలా చూసుకోవడం రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్‌ల బాధ్యత అని డైరెక్టరేట్ గుర్తు చేసింది. విడుదల ముందు పరీక్ష లేకుండా ఏ బ్యాచ్ మార్కెట్‌లోకి ప్రవేశించకుండా చూసుకోవాలి అని కమ్యూనికేషన్ పేర్కొంది, మెటీరియల్ సమగ్రతను నిర్ధారించడానికి కొనసాగుతున్న తనిఖీలు, విక్రేత ధృవీకరణ అవసరమని తెలిపింది.

# ఘనంగా కాంగ్రెస్ నేత మందుముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు





మల్లాపూర్, అక్టోబర్ 25, (తెలంగాణ దిశ) :కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఉప్పల్ లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకులు నెమిలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పరమేశ్వర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ పరమేశ్వర్ రెడ్డి నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ దిశ ఎఫెక్ట్...

# కుషాయిగూడలో మురుగు సమస్యకు పరిష్కారం..



### మురుగుతో రోడ్డుపై దుర్గంధం,దుర్వాసన

కుషాయిగూడ పాత విక్రాంత్ వైన్స్ వెనకాల వీధిలో రోడ్డుపై మురుగు పేరుకుపోవడంతో దుర్గంధం, దుర్వాసన వెదజల్లుతుంది. ఈ వీధి గుండా వెళ్లే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు జలమండలి, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ లాభం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని మురుగు నుంచి విముక్తి కల్పించాలని స్థానికులు కోరారు.
(కుషాయిగూడ, తెలంగాణ దిశ)

తెలంగాణ దిశ www.telanganadishaepaper.com 25 Oct 2025 - Page 2, Cell No: 99511 36595

కుషాయిగూడ, అక్టోబర్ 25, (తెలంగాణ దిశ) :కుషాయిగూడ లోని పాత విక్రాంత్ వైన్స్ వెనక వీధిలో మురుగుతో దుర్గంధం, దుర్వాసన శీర్షికతో తెలంగాణ దిశలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎట్టకేలకు మురుగు సమస్యకు పరిష్కారం చూపించారు. నిత్యం అనేకమంది పాదచారులు, వాహన చోదకులు రాకపోకలు సాగించే పద్మావతి కాలనీలోని ఈ వీధిలో మురుగు తిష్ట వేసింది. దీంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు.




# ఎన్నో ఏళ్ల సమస్యకు తెర


## డ్రైనేజీ నిర్మించి సమస్యకు పరిష్కారం చూపాలి : హైకోర్టు

**కాప్రా,అక్టోబర్ 25, (తెలంగాణ దిశ) :** కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని కాప్రా డివిజన్ ఎల్లారెడ్డిగూడలోని జనప్రియ సిల్వర్ క్రెస్ట్ వాసుల దీర్ఘకాలిక సమస్యకు కోర్టు పరిష్కారం చూపింది. ఎన్నో ఏళ్లుగా డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్న దాదాపు 800 మందికి కోర్టు ఉత్తర్వులతో ఊరట లభించింది. గత మూడు సంవత్సరాలుగా సరిహద్దులోని శివ సాయి ఎన్ క్లేవ్ నుండి జనప్రియ సిల్వర్ క్రెస్ట్ మీదుగా పారుతున్న డ్రైనేజీ వల్ల రోగాలు బారిన పడుతున్నామని, డ్రైనేజీ నిర్మించి సమస్యకు పరిష్కారం చూపించాలని జనప్రియ సిల్వర్ క్రెస్ట్ వాసులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకున్న లాభం లేకుండా పోయింది.
దీంతో సదరు సమస్యను హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఆయన సామాజిక కోణంతో సమస్యకు పరిష్కారం చూపించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై హైకోర్టులో కేసు వేసి ఎన్నో ఏళ్లగా అపరిష్కృతంగా ఉన్న సమస్యకు రెండు వారాలలోపు పరిష్కారం చూపించారు. సంబంధిత అధికారులు




నూతన డ్రైనేజీ నిర్మించి సమస్యకు పరిష్కారం చూపాలని హైకోర్టు నుండి ఉత్తర్వులు తెచ్చారు. ఈ సమస్యపై కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్న సొసైటీ సభ్యులు రజిత, విపణి, కిరణ్, వేణుగోపాల్ తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

# తెలంగాణలో డిజిటల్ హైవేలు!



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణలో రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు జాతీయ రహదారులపై కృత్రిమ మేధ ఆధారిత అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్రానుంది. ఢిల్లీ-గురుగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌వేలో విజయవంతమైన ఈ టెక్నాలజీని నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియా రాష్ట్రంలోనూ అమలు చేయనుంది. ఇది ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించి, ప్రమాదాల నివారణకు కీలకం కానుంది.తెలంగాణలో రోడ్డు భద్రతను పెంపొందించే లక్ష్యంతో నూతనంగా నిర్మించబోయే పలు జాతీయ రహదారులపై కృత్రిమ మేధ ఆధారిత అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అందుబాటులోకి రానుంది. ఢిల్లీ-గురుగ్రామ్‌లను కలిపే ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేపై ఈ అధునాతన టెక్నాలజీ విజయవంతం కావడంతో రాష్ట్రంలోనూ దీన్ని అమలు చేసేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ సన్నాహాలు చేస్తోంది. ఈ అత్యాధునిక వ్యవస్థ ముఖ్యంగా జాతీయ రహదారుల పర్యవేక్షణ, ప్రమాదాల తక్షణ గుర్తింపునకు కీలకంగా మారనుంది. ఈ రహదారులను డిజిటల్ హైవేలుగా పిలుస్తారు. వీటిని రాష్ట్ర కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానించి, పోలీసు, రవాణా శాఖలతో పూర్తి సమన్వయంతో పర్యవేక్షించనున్నారు. హైదరాబాద్-విజయవాడ రహదారి ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉండగా.. దీన్ని ఆరు వరుసలుగా విస్తరించేందుకు నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియాసన్నాహాలు చేస్తోంది. కన్సల్టెన్సీ డీపీఆర్ సమర్పించడంతో త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నారు. ఈ విస్తరణ పూర్తయిన తర్వాత ఇక్కడ ఏటీఎం అందుబాటులోకి వస్తుంది.ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం, దక్షిణభాగం మొత్తం ౦ఎ టెక్నాలజీ పర్యవేక్షణలో ఉండనుంది. ఇప్పటికే ఉత్తరభాగానికి టెండర్లు పిలవగా.. నాలుగు నుంచి ఆరు వరుసలుగా మార్చేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయి.ఔఊ-44 పరిధిలోని నాగ్‌పూర్-హైదరాబాద్-బెంగళూరు మార్గంతో పాటు ఖమ్మం-దేవరపల్లి రహదారిలోనూ ఈ టెక్నాలజీని అమలు చేయడానికి నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియా సిద్ధమవుతోంది.



# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పక్క దారి పడుతున్న మట్టి..?

**కారేపల్లి,తెలంగాణ దిశ :**రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మట్టి రవాణాకు అనుమతులు ఉండడంతో కొంతమంది మాఫియా ఈ అవకాశాన్ని క్యాష్ చేసుకుంటుంది. సాధారణ సమయాల్లోనే అక్రమ మట్టి దందా నిర్వహించే పలువురు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మట్టి దందాను గట్టిగా కొనసాగిస్తున్నారు. కారేపల్లి మండలంలో మట్టి మాఫియా పేట్రేగిపోతుంది. గతంలో ట్రాక్టర్లతో కొనసాగించిన మట్టి రవాణా నేడు ఏకంగా టిప్పర్లు లారీలతో అక్రమ మట్టి దందాకు తెరలైపోయింది. కారేపల్లి మండలం తో పాటు ఇల్లెందు, టేకులపల్లి ఖమ్మం లాంటి ఊర్లకు మట్టిని ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తూ డబ్బులు దండుకుంటుంది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులు మట్టి రవాణాకు అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో ఈ అవకాశాన్ని తమ జేబులు నింపుకునే విధంగా ఇతరులకు సైతం మట్టిని అక్రమంగా రవాణా చేస్తూ వస్తుంది. అక్రమ మట్టి రవాణా పై ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై తిరగబడే విధంగా వాగ్వాదానికి దిగుతున్నట్లు సమాచారం.

# గోల్డ్ లోన్ మార్కెట్ దూకుడు..



### మార్చి నాటికి 15 లక్షల కోట్లకు వచ్చే ఏడాది మార్చికల్లా రూ.15 లక్షల కోట్లకు చేరవచ్చంటున్న ఇక్రా

న్యూఢిల్లీ: దేశంలో సంఘటిత గోల్డ్ లోన్ మార్కెట్ వచ్చే ఏడాది మార్చికల్లా రూ.15 లక్షల కోట్లకు చేరవచ్చని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేస్తున్నది. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లకు పోటీగా ఇప్పుడు బ్యాంకులు గోల్డ్ లోన్లను మంజూరు చేస్తున్నాయని ఇక్రా చెప్తున్నది. ఈ క్రమంలోనే 2026 మార్చి ఆఖరునాటికి భారతీయ ఆర్గనైజ్డ్ గోల్డ్ లోన్ మార్కెట్ వాల్యూ రూ.15 లక్షల కోట్లను తాకగలదని పేర్కొన్నది. నిజానికి గత ఏడాది సెప్టెంబర్‌లో ఈ మార్కును అందుకోవాలంటే 2027 మార్చిదాకా సమయం పడుతుందని ఇక్రా అంచనా వేసింది.

అయితే ఏడాదిలోనే ఆ అంచనాను ఏడాది తగ్గించడం గమనార్హం. ఇక 2027 మార్చికల్లా మార్కెట్ విలువ రూ.18 లక్షల కోట్లకు వెళ్లవచ్చని ఇప్పుడు అంటున్నది. ఈ ఏడాది మార్చి చివరినాటికి గోల్డ్ లోన్లకు సంబంధించి అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (ఏయూఎం) రూ.11.8 లక్షల కోట్లుగా ఉన్నది.

కిలో వెండి రూ.1,71,500: వెండి ధర ఒక్కరోజే కిలో రూ.8,500 ఎగబాకింది. ఢిల్లీలో మునుపెన్నడూ లేనివిధంగా రూ.1,71,500గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్, దేశీయంగా సాధారణ కొనుగోలుదారులతోపాటు పరిశ్రమల నుంచి ఆదరణ పెరగడం.. రేట్లను ఎగదోస్తున్నాయని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ఈ క్రమంలోనే గత 3 రోజుల్లోనే కిలో ధర రూ.17,500 పెరిగినట్టు గుర్తుచేస్తున్నది. మరోవైపు బంగారం ధర స్వల్పంగా తగ్గింది. ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాములు రూ.600 దిగి రూ.1,26,000 పలికింది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం రూ.440 తగ్గి రూ.1,23,710గా ఉన్నది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) రూ.400 దిగి రూ.1,13,400గా నమోదైంది. గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 16.61 డాలర్లు ఎగసి 3,992.80 డాలర్లుగా ఉన్నది. ఔన్స్ సిల్వర్ 50.01 డాలర్లు పలికింది.

ధరల్ని ఎగదోస్తున్న పాలిటిక్స్: ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాల్లో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు.. రోజురోజుకూ బంగారం ధరల్ని పరుగులు పెట్టిస్తున్నాయి. ఇన్నాళ్లూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపే అనుకుంటే.. జపాన్, బ్రిటన్ రాజకీయ నాయకులు సనే తకైచి, నిగెల్ ఫారెగ్ తదితరులూ గోల్డ్ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నారు. దేశ అప్పులు, వడ్డీరేట్లు, జీడీపీ అంశాల్లో వారి ఆలోచనలు.. ఆ దేశాల సెంట్రల్ బ్యాంకులనూ ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఏ దేశ ఆర్థిక వ్యవస్థల్లోనైనా ఆ దేశ సెంట్రల్ బ్యాంక్‌ల పాత్ర కీలకం అన్న విషయం తెలిసిందే. దేశ రాజకీయ, ఆర్థిక అంశాలు సెంట్రల్ బ్యాంక్‌ల నిర్ణయాలను తప్పక ప్రభావితం చేస్తాయి. వడ్డీరేట్లు సహా ఇతర ద్రవ్యపరమైన నిర్ణయాల్లో ఈ ప్రభావాన్ని ప్రస్ఫుటంగా చూడవచ్చు. ఈ క్రమంలో రాబోయే రాజకీయ మార్పులు.. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకుల ద్రవ్యవిధానాలను, బాండ్-స్టాక్ మార్కెట్లు, కరెన్సీ విలువల్ని అస్థిరపర్చే వీలుందన్న అంచనాలతో పసిడి ధరలు దూసుకుపోతున్నాయి. జపాన్‌లో సనే తకైచీ.. ఆ దేశ రాజకీయాల్లో కీలకం కాబోతున్నారన్న వార్తలతో అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం తొలిసారి 4 వేల డాలర్లు పలకడం గమనార్హం. పరిస్థితులు ఇలాగే ఉంటే ధరలు ఇంకా పెరుగుతాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



## సీతాఫలం మధుర ఫలం

గోదావరిఖని : సీతాఫలం మధుర ఫలం అని అంటుంటారు సీతాఫలం ను ఇష్టపడని వారంటూ ఎవరూ లేరు చిన్నపిల్లల నుండి పెద్దలు సైతం సీతాఫలమును ఇష్టంగా తింటూ ఉంటారు. సీతాఫలాలు ఈ సీజన్ లో పుష్కలంగా మార్కెట్లో లభిస్తాయి. సీతాఫలంలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పెద్దలు చెబుతూ ఉంటారు. సీతాఫలం తీపి రుచితో పాటు ఎన్నో పోషకాలతో కూడిన పోషకాలు ఉన్నాయని, సీతాఫలంలో ఫైబర్, విటమిన్ సి కాలుష్యం అధికంగా ఉంటుందని, సీతాఫలం జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుందని మలబద్ధకం సమస్యలు ఉన్నవారు సీతాఫలమును తీసుకుంటే మలబద్ధక సమస్యను తొలిగిపోతుందని చెపుతున్నారు. అంతేకాకుండా రోగ నిరోధక శక్తిని పెంచుతుందని, శరీరాన్ని క్రాంతివంతం చేయడానికి ఉపయోగపడుతుందని, అలాగే ములబద్ధకాని నివారించడానికి సీతాఫలం బాగా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. సీతాఫలమును షుగర్ పేషెంట్లు మాత్రమే తగు మోతాదులో తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. సీతాఫలాలు మార్కెట్లో అధిక రేట్ల అమ్ముతున్నారని వినియోగదారులు అనుకుంటున్నారు. అయినప్పటికీ సీతాఫలాలను మార్కెట్లో అధిక ధరలు పలుకుతున్న వినియోగ దారులు సీతాఫలాలను కొనుగోలు చేస్తున్నారు.

## సరిహద్దుల్లో సరదాగా..

చలికాలం రాబోతున్నది. ప్రకృతికాంత పొగమంచుతో మేకప్ వేసుకొని.. సరికొత్తగా ముస్తాబు కానున్నది. ఇలాంటి వాతావరణంలో హిల్ స్టేషన్ల పర్యటన.. అత్యద్భుతంగా సాగుతుంది. అయితే, సాధారణ హిల్ స్టేషన్ల కన్నా.. సరిహద్దుల్లో పర్యటిస్తే యాత్ర ఆసక్తికరంగా మారుతుంది. ప్రకృతిని ఆస్వాదించడంతోపాటు సరిహద్దు పట్టణాలు సంస్కృతి, వాణిజ్యం, అక్కడి చరిత్రను కూడా తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఇతర దేశాలతో సరిహద్దును పంచుకునే మనోహరమైన భారతీయ పట్టణాలను వీక్షించి రండి.

డాకీ, మేఘాలయ: కాలుష్యానికి దూరంగా వెళ్లాలని అనుకుంటే.. మేఘాలయలోని 'డాకీ'కి ప్రయాణం కట్టేయండి. భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు వెంబడి ఉన్న ఈ పట్టణం చూడ ముచ్చటగా ఉంటుంది. స్వచ్ఛమైన జలాలకు కేరాఫ్ అయిన 'ఉమ్‌గోట్ నది'లో విహారం మనసును ఆహ్లాదపరుస్తుంది. పడవ సవారీలు, సస్పెన్షన్ వంతెనలు సహా.. సుందరమైన ఉమ్‌గోట్ నదీ పరిసరాలను సందర్శించొచ్చు. బంగ్లాదేశ్‌తో బలమైన సాంస్కృతిక, వాణిజ్య సంబంధాలను గమనిస్తూనే.. మేఘాలయ సహజ సౌందర్యాన్నీ ఆస్వాదించవచ్చు.

మోరే, మణిపూర్: మణిపూర్‌లోని ఒక చిన్న పట్టణం మోరే. ఇది భారత్‌ను మయన్మార్‌తో కలుపుతుంది. భారత్-మయన్మార్-థాయిలాండ్ రహదారి వెంట ఒక ముఖ్యమైన వాణిజ్య కేంద్రంగా ఉన్నది. ఈ పట్టణంలో అడుగడుగునా భారత్-బర్మాల మిశ్రమ సంస్కృతి కనిపిస్తుంది. ముఖ్యంగా వస్త్రాలు, హస్తకళలు, వంటకాలలో.. మయన్మార్ సంప్రదాయాలు కట్టిపడేస్తాయి. ఈ పట్టణాన్ని సందర్శించేవారికి.. పొరుగు దేశాల మధ్య వాణిజ్యం, సంస్కృతి ఎలా సాగుతుందో అనుభవంలోకి వస్తుంది.

జైగావ్, పశ్చిమ బెంగాల్: భూటాన్ సరిహద్దులో సందడిగా ఉండే భారతీయ పట్టణం.. జైగావ్. ఇది భూటాన్‌కు ప్రవేశ ద్వారం కూడా! ఈ ప్రదేశాన్ని సందర్శిస్తే.. రెండు దేశాల సంస్కృతులనూ తెలుసుకోవచ్చు. టిబెటన్ రుచులను ఆస్వాదించవచ్చు. ప్రశాంతమైన మఠాలతోపాటు మంచు పర్వతాల అంచున ఉన్న జీవితాలను స్పృశించవచ్చు. సందడిగా ఉండే కలర్‌ఫుల్ మార్కెట్లు, టిబెట్ తినుబండారాలు, వారి వస్త్రశైలిలో ప్రత్యేకమైన సాంస్కృతిక సమ్మేళనాన్ని కళ్లారా వీక్షించవచ్చు. జైగావ్ వీధుల్లో సందర్శిస్తుంటే, ఆహారం మొదలుకొని వాస్తుకళ దాకా.. భారత్-భూటాన్ సంస్కృతులు ఎంతగా కలిసిపోయాయో గమనించవచ్చు.


# వరంగల్ లో రైల్వే మెగా డిపో

**వరంగల్,తెలంగాణ దిశ :**తెలుగు రాష్ట్రాల్లో రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా సరకు రవాణా సామర్థ్యం పెంచేందుకు రూ.1,361 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇందులో రూ.908 కోట్లతో మహబూబాబాద్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే చరిత్రలోనే తొలిసారిగా మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కానుంది. ఇది రైళ్ల నిర్వహణను వేగవంతం చేసి, ఉపాధి అవకాశాలను పెంచుతుంది.దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కీలకమైన రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా సరకు రవాణా రైళ్ల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా రూ.1,361 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సౌత్ సెంట్రల్ రైల్వే మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తం నిధుల్లో సింహభాగం అంటే రూ.908.15 కోట్లు తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న మహబూబాబాద్‌లో మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కోసం కేటాయించారు. సౌత్ సెంట్రల్ రైల్వే చరిత్రలో ఈ తరహా మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కావడం ఇదే మొదటిసారి కావడం విశేషం.ఈ మెగా డిపో అందుబాటులోకి వస్తే సరకు రవాణా రైళ్లకు సంబంధించి అన్ని రకాల కీలక నిర్వహణ పనులు ఇక్కడే జరుగుతాయి. ఇందులో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్, రెగ్యులర్ ఓవర్ హాలింగ్ వంటి ప్రధాన నిర్వహణ కార్యకలాపాలు, అలాగే సిక్ లైన్, ట్రైన్ ఎగ్జామినేషన్ వంటి అత్యాధునిక సదుపాయాలు కూడా అందుబాటులోకి రానున్నాయి. దీని ద్వారా సరకు రవాణా రైళ్ల మరమ్మత్తులు, తనిఖీలు మరింత వేగంగా, సమర్థవంతంగా పూర్తవుతాయి.అంబ్రెల్లా వర్క్ కింద మంజూరైన ఈ ప్రాజెక్టులు తెలుగు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు ఎంతో బలాన్నిస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. రైల్వే మౌలిక సదుపాయాలు విస్తరించడం వలన రైళ్ల ఆలస్యం తగ్గుతుందని.., సరకు రవాణా వేగం పెరుగుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాకు ఈ డిపో రాకతో ఈ ప్రాంతంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు, స్థానిక పారిశ్రామికాభివృద్ధికి కూడా దోహదపడుతుందని అంటున్నారు. ఈ మెగా డిపో ద్వారా సరకు రవాణా వ్యవస్థ మరింత పటిష్టమై, కేంద్ర ప్రభుత్వ గతిశక్తి మిషన్ లక్ష్యాలను చేరుకోవడానికి సౌత్ సెంట్రల్ రైల్వేకు ఒక కీలకమైన చర్యగా పరిగణించవచ్చునని చెబుతున్నారు. త్వరలోనే ఈ రైల్వే మెగా డిపో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ముందుకు సాగని కాజీపేట రైల్వే పనులు: కాజీపేట రైల్వే జంక్షన్‌లో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద చేపట్టిన సుమారు రూ.36 కోట్ల అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు ప్రారంభమై సంవత్సరం దాటినా.. ఒక్క రెండో తరగతి వెయిటింగ్ హాల్ మినహా మిగతా నిర్మాణాలు అసంపూర్తిగానే ఉన్నాయి. ప్లాట్‌ఫారాల ఆధునీకరణ, షెడ్ల నిర్మాణం, ఆధునిక కాలినడక వంతెన, స్టేషన్ ప్రాంగణం విస్తరణ వంటి పనులను ఈ పథకంలో భాగంగా చేపట్టారు. అయితే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేటకు కేటాయించిన నిధుల్లో కొంత భాగాన్ని జనగామ, వరంగల్ రైల్వే స్టేషన్లకు పంపిణీ చేయడంతో పనుల వేగం తగ్గిందని తెలుస్తోంది. నిధుల కొరత కారణంగానే పనులు మధ్యలో ఆగిపోయాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి.కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి నిత్యం సుమారు 15,000 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా, స్టేషన్ ప్రాంగణంలో మొదలుపెట్టిన పనులు మధ్యలోనే ఆగిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా, ప్లాట్‌ఫారాలపై షెడ్లు సరిగా లేకపోవడంతో వర్షం పడితే ప్రయాణికులు తడిసిపోతున్నారు. మరుగుదొడ్లు కూడా నిర్మాణ దశలో ఉండటంతో ప్రయాణికుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. అభివృద్ధి పనుల్లో ప్రధాన అడ్డంకులుగా కొన్ని కార్యాలయాల తరలింపు నిలిచింది.ఒకటో నంబరు ప్లాట్‌ఫారం చివర ఉన్న రైల్వే మెయిల్ సర్వీసు కార్యాలయాన్ని తొలగించి, ప్లాట్‌ఫారాన్ని విస్తరించాల్సి ఉంది.

కొత్త భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ.. గుత్తేదారు దాన్ని అప్పగించకపోవడంతో ఆర్ఎంఎస్ తరలింపు ప్రక్రియలో ఆలస్యం జరుగుతోంది. రైల్వే స్టేషన్ ప్రాంగణం పూర్తిగా అస్తవ్యస్తంగా, గుంతలమయమైన రోడ్డుతో వాహనాల రాకపోకలకు కష్టంగా ఉంది. ఇక్కడ ఉన్న రన్నింగ్ రూం, ఆర్‌పీఎఫ్ కార్యాలయాన్ని తొలగించాల్సి ఉంది. ఈ ఆర్‌పీఎఫ్ కార్యాలయానికి సంబంధించి కొత్త భవనాన్ని ప్లాట్‌ఫారం మీద నిర్మించాల్సి ఉంది. దీనికి మరో ఏడాది సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.మొదట స్టేషన్ లోపలి పనులను ప్లాట్‌ఫారాలు, షెడ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, లిఫ్టులు/ఎస్కలేటర్‌లు పూర్తి చేసి, ఆ తర్వాత స్టేషన్ ముందు భాగాన పనులు చేపట్టాలని రైల్వే శాఖ యోచిస్తున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. కానీ, ఈ పనుల ఆలస్యం మాత్రం ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగిస్తోంది. అధికారులు త్వరితగతిన నిధులు విడుదల చేసి.. పనుల్లో వేగం పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# రైడెన్ కు అంతా సిద్ధం

**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** సాగర తీర నగరం విశాఖలో ఇదివరకే ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ ఏర్పాటు చేయబోతుంది. రూ.16 వేల కోట్లతో సిఫీ సంస్థ డేటా సెంటర్ కాంప్లెక్స్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో అనుమతి తీసుకుంది. తాజాగా విశాఖపట్నం నగరానికి మరో ప్రతిష్ఠాత్మక ఐటీ సంస్థ రాబోతోంది. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏఐ పవర్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేయాలని ఆసక్తి చూపింది. దాని ద్వారా ఏఐ టెక్నాలజీతో విశాఖలో వేలాది కొత్త ఉద్యోగాలు రానున్నాయి. 1,000 మెగావాట్ల డేటా సెంటర్ కోసం రైడెన్ సంస్థ రూ.87,250 కోట్ల మేర పెట్టుబడులు పెట్టాలని భావిస్తోంది. వచ్చే రెండున్నరేళ్లలో మొదటి దశ యూనిట్‌ను పూర్తి చేయాలని సంస్థ తమ ప్రతిపాదనల్ని ఏపీ ప్రభుత్వానికి పంపింది. గూగుల్ సంస్థ కూడా విశాఖపట్నంలో రూ.52 వేల కోట్లతో ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. సిఫీ సంస్థ డేటా సెంటర్ కాంప్లెక్స్‌కు నిర్ణయం తీసుకుంది. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ సైతం విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపడంతో ప్రభుత్వం ఆ సంస్థతో చర్చలు జరుపుతోంది. అందుకు సంబంధించి స్థలం, అనుమతలపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విశాఖపట్నం జిల్లాలో 3 చోట్ల డేటా సెంటర్లను ఏర్పాటుచేయాలని భావిస్తోంది. ఇందుకోసం తర్లువాడలో 200 ఎకరాలు, రాంబిల్లి అచ్యుతాపురం క్లస్టర్‌లో 160 ఎకరాలు, అడవివరంలో 120 ఎకరాలు కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరింది. అనుమతులు లభించిన వెంటనే పనులు ప్రారంభించి, రెండున్నరేళ్లలో మొదటి దశ పనులు పూర్తిచేయనుంది. రైడెన్ సంస్థ ప్రస్తావించింది. 2026 మార్చి నాటికి నిర్మాణాలు ప్రారంభించి,




2028 జులై నాటికి పనులు పూర్తిచేసి కార్యకలాపాలు ప్రారంభించాలని ప్రతిపాదనలు పంపింది. రైడెన్ సంస్థ ఏర్పాటు చేయనున్న 3 డేటా సెంటర్లకు దాదాపు 2,100 మెగావాట్ల విద్యుత్ అవసరం. విద్యుత్ సంస్థల నుండి తీసుకోవాలని సంస్థ భావిస్తోంది. తర్లువాడలో 929 మెగావాట్ల విద్యుత్, రాంబిల్లి డేటా సెంటర్‌కు 697 మెగావాట్ల విద్యుత్, అడవివరంలో 465 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని సంస్థ వెల్లడించింది. అమెరికాకు చెందిన గూగుల్ ఎల్‌ఎల్‌సీకి అనుబంధ సంస్థగా రైడెన్ ఏపీఏసీ ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్ కంపెనీ ఉంది. ఇది సింగపూర్‌కు చెందిన కంపెనీ. రైడెన్ సంస్థ నాస్‌డాక్ స్టాక్ మార్కెట్‌లో పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల జాబితాలో ఉన్నామని ఏపీ ప్రభుత్వానికి తెలిపింది.ఈ కంపెనీ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో మెజారిటీ వాటాదారు. రైడెన్ ఏపీఏసీ విశాఖలో ఏఐ డేటా సెంటర్ కోసం నిధులు ఇవ్వనుంది.

# అరకు పర్యాటకులకు కారివాన్..

**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :**విశాఖపట్నం పర్యాటక రంగానికి కొత్త ఆకర్షణగా 'కారవాన్' వాహనం వచ్చింది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో ప్రారంభించగా.. విశాఖపట్నానికి వాహనం చేరింది. విశాఖపట్నానికి చెందిన శివాజీ అనే వ్యాపారవేత్త రూ.1.4 కోట్లతో ఈ వాహనాన్ని సమకూర్చారు. ఐఖఆఅతో ఒప్పందం చేసుకున్న తర్వాత దీనిని నడుపుతారు. త్వరలో టూర్ ప్యాకేజీ వివరాలు ప్రకటిస్తారు. ఐఖఆఅ ఒప్పందంతో ఇది అరకులోయ, పాడేరు, లంబసింగి వంటి పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులను తీసుకెళ్తుంది.ఆంధ్రప్రదేశ్ టూరిజం ఈ కారవాన్ టూరిజంతో ఒక కొత్త మైలురాయిని చేరుకుంది. పీపీపీ పద్ధతిలో క్యారివ్యాన్ టూరిజంను ప్రారంభించింది. విలాసవంతమైన పర్యాట కాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. విశాఖపట్నం నుండి పర్యాటక ప్రాంతాలకు వెళ్ళడానికి ఒక ప్రత్యేక కారవాన్ సిద్ధం చేశారు. ఈ కారవాన్ సౌకర్యంపై ప్రకృతి ప్రేమికులు చాలా సంతోషంగా ఉన్నారు. ఈ కారవాన్‌లో స్టార్ హోటల్ రేంజ్ సౌకర్యాలతో వివిధ ప్రదేశాలను చూసేందుకు వీలుగా ఉంటుంది. రాష్ట్ర పర్యాటక రంగానికి ఒక మంచి ప్రోత్సాహకమని చెబుతున్నారు. అయితే ఇప్పటికే వీకెండ్‌లో చిన్న, చిన్న కారవాన్లలో వెళ్లడానికి ప్రయాణికులు ఆసక్తి చూపుతున్నారు. అరకు, పాడేరు, లంబసింగి, వంజంగి, అనంతగిరి, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలకు వెళ్తున్నారు. శనివారం ఉదయం బయల్దేరి, ఆదివారం రాత్రికి తిరిగి వస్తున్నారు. ఐదు నుంచి పది మందికి సరిపడేలా, ఏడు సీట్ల కార్లు, 12 సీట్ల వ్యాన్లను కారవాన్లుగా మార్చుతున్నారు. వీటిలో నిద్రపోవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి సోఫాలు, కుర్చీలు ఉంటాయి. కొన్ని చోట్ల మనమే డ్రైవింగ్ చేసుకునే అవకాశం కూడా ఉంది. కుటుంబంతో కలిసి వెళ్లడానికి చాలా మంది ఇష్టపడుతున్నారు.




పర్యటనకు వెళ్లే వారి సంఖ్యను బట్టి ఈ వాహనాలు అందుబాటులో ఉంటాయి. గాజువాక, మురళీనగర్, మధురవాడ, బీచ్ రోడ్డు ప్రాంతాల నుండి వీటిని తీసుకోవచ్చు.పర్యటనలకు వెళ్లేవారి కోసం ప్రత్యేక వాహనాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రయాణికులు తమకు నచ్చిన ఆహారాన్ని స్వయంగా వండుకోవచ్చు. ఇందుకోసం వాహనంలోనే స్టవ్, మినీ కిచెన్ ఉంటాయి. కుటుంబ సభ్యులు సరదాగా కూర్చునేందుకు బల్లలు, కుర్చీలు, పిల్లలకు ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి. మ్యూజిక్ నైట్, క్యాంప్‌ఫైర్ వంటి వినోద కార్యక్రమాలు కూడా అందిస్తున్నారు. ప్రయాణ దూరం, ఉండే రోజులను బట్టి రుసుము వసూలు చేస్తారు. వివిధ ప్యాకేజీలు కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కారవాన్‌లను కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు.. త్వరలోనే ప్యాకేజ్ వివరాలపై క్లారిటీ వస్తుందంటున్నారు.

# ఇంట్లోనే సముద్ర స్నానం



ఏడాదికి ఒక్కసారైనా సముద్ర స్నానం చేయాలని పెద్దలు అంటుంటారు. శాస్త్రపరంగా ఎలా ఉన్నా.. సైన్స్ పరంగా మాత్రం సాగర స్నానంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, సముద్ర స్నానం వీలుకానివాళ్లు.. ఇంట్లో నీటిలోనే కొద్దిగా ఉప్పును కలుపుకోవాలని సలహా ఇస్తున్నారు. 'ఉప్పు నీటి' స్నానం.. ఆరోగ్యానికి అనేక విధాలుగా మంచిదని అంటున్నారు.

జోర్డాన్ సరిహద్దులో ఉండే డెడ్‌సీ (మృత సముద్రం) సందర్శనకు ఏటా లక్షలమంది పర్యాటకులు తరలివస్తుంటారు. లవణీయత (ఉప్పు శాతం) అత్యధికంగా ఉండే ఈ సముద్రపు నీటితో స్నానం చేస్తే.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అనేక పరిశోధనల్లోనూ తేలింది. మరి.. ఇలాంటి ప్రయోజనాలే ఇంట్లోనే పొందాలంటే.. నీటిలో కొద్దిగా ఉప్పు కలుపుకొంటే చాలు. మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం వంటి అనేక ఖనిజాలతో నిండి ఉండే ఉప్పు.. శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల చర్మంపై ఉండే మృతకణాలు పూర్తిగా తొలగిపోతాయి. వేసవిలో చెమట అధికంగా పడుతుంది. దీనివల్ల రింగ్‌వార్మ్, దురద లాంటి చర్మ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. ఉప్పు నీటితో స్నానం.. చర్మ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఉప్పులో ఉండే యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు.. ఇన్ఫెక్షన్ల నుంచి చర్మాన్ని కాపాడతాయి. చర్మాన్ని మరింత ప్రకాశవంతంగా మారుస్తాయి. కీళ్ల నొప్పులు, వెన్నునొప్పుల నుంచి ఉప్పునీటి స్నానం ఉపశమనం కలిగిస్తుంది. గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి స్నానం చేస్తే.. వాపులు కూడా తగ్గుతాయి. ప్రతిరోజూ స్నానం చేసే నీటిలో చిటికెడు ఉప్పును కలిపేస్తే.. అలసట, ఒత్తిడి దూరం అవుతుంది. శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుంది.

శరీరంలో మంట, దురద, వాపు వంటి సమస్యలను తగ్గించడంలోనూ ఉప్పునీటి స్నానం సాయపడుతుంది.

# స్లిమ్‌గా.. స్టైలిష్‌గా..



ఒకప్పుడు కేవలం కాల్స్ చేయడానికి, మెసేజ్‌లు పంపడం కోసమే ఫోన్ వాడేవాళ్లం. ఇప్పుడు.. అదే ఫోన్ కంటెంట్ సృష్టిస్తున్నది. మన పనులన్నీ చకచకా చేసేస్తున్నది. మన రోజువారీ జీవితాన్ని ప్రపంచంతో ముడివేస్తున్నది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ రాకతో ఈ బంధం మరింత బలపడింది. ఈ క్రమంలో సామ్‌సంగ్ తీసుకొస్తున్న గెలాక్సీ ఎస్25 ఎడ్జ్ 'ఫోన్ అంటే ఇది' అనిపించేలా చేస్తున్నది. సరికొత్త ఏఐ ఇముడ్చుకున్న ఈ స్మార్ట్‌ఫోన్.. వ్యక్తిగత సహాయకుడిగా మారిపోతున్నది. ఇక డిజైనింగ్ విషయానికి వస్తే స్లిమ్‌లుక్‌తో ట్కస్టైలిష్‌గా కనువిందు చేస్తున్నది. ఈ ఫోన్ మందం కేవలం 5.85 మిల్లీమీటర్లు మాత్రమే. ఇందులో చెప్పుకోదగిన మరో అప్‌డేట్.. 200 మెగాపిక్సెల్ కెమెరా! గెలాక్సీ ఏఐ సాయంతో ఈ కెమెరా ప్రతి దృశ్యాన్ని అద్భుతంగా మార్చేయగలదు. మీరు తీసిన ఫొటోలను చక్కని స్టోరీలా మార్చేస్తుంది కూడా! ఏదైనా పెళ్లికి వెళ్లినప్పుడు ఓ పది ఫొటోలు తీశారే అనుకోండి.. వాటన్నిటినీ కలిపి చక్కని స్టోరీ రీల్ చేసేస్తుంది. ఈ కెమెరాతో 8%ఖ% వీడియోలు తీయొచ్చు. ఇక ఇతర స్పెసిఫికేషన్స్ విషయానికొస్తే.. స్లిమ్ ఫోన్ బరువు 163 గ్రాములు. ఫ్లాట్–ఫ్రేమ్ డిజైన్‌తో ముస్తాబయ్యింది. స్క్రీన్ పొడవు 6.7 అంగుళాలు. అమెలెడ్ డిస్‌ప్లే, గొరిల్లా గ్లాస్ సెరామిక్ 2 ప్రొటెక్షన్‌తో దృఢంగా తయారైంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలీట్ ప్రాసెసర్, 12 జీబీ రామ్, 512 జీబీ స్టోరేజీతో ఇతర స్పెసిఫికేషన్లు! 3,900 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఫొటోగ్రఫీ లవర్స్, టెకీలకు ఇది చక్కని ఎంపిక. దీని అంచనా ధర: రూ.79,999.



# పీసీవోఎస్ ఉన్న మహిళలు తప్పనిసరిగా పాటించాల్సిన డైట్..

పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీవోఎస్).. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది మహిళలు ప్రస్తుతం ఈ వ్యాధితో బాధపడుతున్నారు. పీసీవోఎస్ వచ్చిన మహిళల్లో రుతుక్రమం సరిగ్గా ఉండదు. శరీరంలో ఆండ్రోజన్ స్థాయిలు పెరిగిపోతాయి. సంతాన లోపం సమస్య ఏర్పడుతుంది. అధికంగా బరువు పెరుగుతారు. మొటిమలు ఏర్పడుతాయి. ఇన్సులిన్ నిరోధకత ఏర్పడి టైప్ 2 డయాబెటిస్ వస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 10 మంది మహిళల్లో ఒకరు పీసీవోఎస్ సమస్యతో బాధపడుతున్నారు. అయితే ఈ సమస్య వచ్చిన వారు కచ్చితంగా డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే పీసీవోఎస్‌ను తగ్గించుకునేందుకు జీవన విధానం కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. ప్రధానంగా తీసుకునే ఆహారంలో అనేక మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది.

ఒత్తిడిని తగ్గించుకోవాలి..: పీసీవోఎస్ ఉన్న మహిళలు శారీరక శ్రమ జరిగేలా చూసుకోవాలి. అలా లేకపోతే రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ అయినా చేయాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. అందుకు గాను యోగా, ధ్యానం ఎంతగానో సహాయం చేస్తాయి. పచ్చని ప్రకృతిలో రోజూ కాసేపు గడపడం, పుస్తకాలు చదవడం, మనస్సుకు నచ్చిన సంగీతాన్ని వినడం వల్ల కూడా ఒత్తిడి స్థాయిలు తగ్గుతాయి.


అలాగే రోజూ తగినన్ని గంటలపాటు నిద్రించాలి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో నిద్ర ముఖ్య పాత్ర పోషిస్తుంది. కనుక రోజుకు తప్పనిసరిగా 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం. అలాగే డాక్టర్ సూచన మేరకు ఐనోసిటోల్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ డి సప్లిమెంట్లను వాడాలి. ఇవి ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ రాకుండా చూస్తాయి. అలాగే హార్మోన్లు సమతుల్యంలో ఉండేలా చేస్తాయి. నేషనల్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ చెబుతున్న ప్రకారం పీసీవోఎస్ వచ్చిన మహిళలు అందరికీ కూడా ఒకేలాంటి మెడిసిన్లను వాడాల్సిన అవసరం ఉండదు. మహిళను బట్టి, ఆమె ఆరోగ్య పరిస్థితులను బట్టి భిన్న రకాల మందులను వాడాల్సి ఉంటుంది.

ఈ ఆహారాలను తినాలి..: సరైన ఆహారం తీసుకుంటూ డైట్ పాటిస్తే షుగర్ లెవల్స్‌ను పెరగకుండా చూసుకోవచ్చు. శరీరంలో వాపులు కూడా తగ్గుతాయి. హార్మోన్లు సమతుల్యంలో ఉంటాయి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో ఇన్సులిన్ నిరోధకత సహజంగానే చాలా మందిలో అధికంగా ఉంటుంది. అందువల్ల ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. అందుకు గాను షుగర్ తక్కువగా ఉండే ఆహారాలను, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తినాలి. తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ ఉండే ఆహారాలను తినాలి. ఓట్స్, కినోవా, బ్రౌన్ రైస్‌ను తినాలి. రీఫైన్ చేయబడిన ఆహారాలను తినడం మానేయాలి. దీంతో ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకోవచ్చు. అధిక బరువు తగ్గుతారు. డయాబెటిస్ రాకుండా ఉంటుంది. పీసీవోఎస్ సమస్య నుంచి బయట పడవచ్చు.

ప్రోటీన్లు ముఖ్యం..: ప్రోటీన్లు ఎక్కువగా ఉండే కోడిగుడ్లు, తోఫు, పప్పు దినుసులను, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే అవకాడో, నట్స్, సీడ్స్, ఆలివ్ ఆయిల్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే పీసీవోఎస్ ఉన్న మహిళలకు మేలు జరుగుతుంది. చక్కెర అధికంగా ఉండే ఆహారాలను తినడం మానేయాలి. ఖర్జూరాలను తినవచ్చు. పాలకూర, పియర్స్ పండ్లు, నారింజ వంటి వాటిని తింటుండాలి. పాలు, పాల ఉత్పత్తులకు దూరంగా ఉండాలి.

ఇలా ఆహారంలో పలు మార్పులు చేసుకుంటూ రోజూ వ్యాయామం చేస్తూ అన్ని జాగ్రత్తలను పాటించడంతోపాటు డాక్టర్లు ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడుతుంటే పీసీవోఎస్ సమస్య నుంచి మహిళలు సులభంగా బయట పడతారు. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

# అన్ని రోగాలకూ ఒకటే ఫార్ములా!



ఉద్యోగ లక్ష్యాలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు.. సగటు జీవిపై మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. దీర్ఘకాలంలో నిద్రలేమి, గుండె సంబంధ రోగాలతోపాటు ఇతర అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయి. ఇప్పటికే కొవిడ్ మహమ్మారి వల్ల ఊపిరితిత్తులు ఉక్కిరిబిక్కిరయ్యాయి. ఫలితంగా, చాలామందిని శ్వాస, ఉదర సంబంధ సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఈ సమస్యలన్నిటికీ '4 %– 7 –% 8 బ్రీతింగ్ టెక్నిక్'తో చెక్ పెట్టేయొచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఇలా చేస్తే చాలు..: ఈ బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ చేయడం చాలా సులభం. ముందుగా నాలుగు సెకన్ల పాటు ముక్కు ద్వారా శ్వాసను లోపలికి పీల్చుకోవాలి. ఆ తరువాత ఏడు సెకన్ల పాటు శ్వాసను నిలిపివేయాలి. ఆ తరువాత 8 సెకన్ల పాటు శ్వాసను మెల్లగా బయటికి వదలాలి. ఇలా.. రెండు నుంచి నాలుగు సార్లు రిపీట్ చేస్తే సరిపోతుంది.

ఎన్నో లాభాలు..: 4–7–8 బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ టెక్నిక్‌ను ఫాలో అవ్వడం ద్వారా శ్వాసపై ధ్యాస పెరుగుతుంది. దాంతో, ఆలోచనలు అదుపులో ఉండి.. మానసిక ఒత్తిడి దూరం అవుతుంది. ప్రతిరోజూ ఐదు నిమిషాలపాటు ఈ ఫార్ములాను ఫాలో అయితే.. మనసు ప్రశాంతంగా మారుతుంది. ఈ విషయం.. బ్రెయిన్ సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమైంది. శరీరంలో కార్టిసాల్ స్థాయులను తగ్గించడంలో '4–7–8 ఫార్ములా' సాయపడుతుంది. ఫలితంగా, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. నిద్రలేమి దూరం అవుతుంది. ఈ ఫార్ములాతో శరీరం పూర్తిగా రిలాక్సయి.. నిద్ర నాణ్యత పెరుగుతుంది. బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తాయని అనేక ఫిజియోలాజికల్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. అందులోనూ '4–7–8 ఫార్ములా' హృదయ స్పందనలను కంట్రోల్‌లో ఉంచుతుంది. రక్తపోటును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫలితంగా, హృద్రోగ సమస్యలను దూరం చేస్తుంది. '4–7–8 ఫార్ములా'ను రెగ్యులర్‌గా ఫాలో అయ్యేవారిలో ఆక్సిజన్ స్థాయులు పెరుగుతాయి. దీంతో ఊపిరితిత్తులపై భారం తగ్గి.. శ్వాసకోశ సమస్యలూ తగ్గుముఖం పడుతాయి. ఎప్పుడూ ఆందోళనగా ఉంటున్నారా? అయితే, '4–7–8 ఫార్ములా'ను ప్రయత్నించాలని మానసిక నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఎక్సర్‌సైజ్ శ్వాసను నియంత్రించడంతోపాటు ఆందోళన లక్షణాలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

## ఈ ప్రయోజనాల గురించి తెలిస్తే..

# రెడ్ రైస్‌ను తినడం వెంటనే మొదలు పెడతారు..!



దక్షిణ భారతదేశంతోపాటు ఆసియాలోని అనేక దేశాలకు అన్నమే ప్రధాన ఆహారంగా మారిందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే బియ్యంతో అనేక రకాల వంటకాలను కూడా చేసి తింటుంటారు. అయితే ప్రస్తుతం మారిన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య ప్రమాణాల దృష్ట్యా తెల్ల బియ్యం తినకూడదని, బ్రౌన్ రైస్‌ను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. అందులో భాగంగానే చాలా మంది బ్రౌన్ రైస్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. బ్రౌన్ రైస్‌ను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే బ్రౌన్ రైస్ మాత్రమే కాకుండా మరో రైస్ వెరైటీ కూడా ప్రస్తుతం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అదే రెడ్ రైస్. ఇది మదురు ఎరుపు రంగులో ఉంటుంది. చూసేందుకు అంతగా ఆకర్షణీయంగా ఉండదు. కానీ ఈ రైస్‌ను తింటే బోలెడు ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అధిక బరువు తగ్గేందుకు..: రెడ్ రైస్‌లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే రెడ్ రైస్‌కు ఆ రంగు వచ్చింది. ఆంథో సయనిన్స్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి బెర్రీ పండ్లతోపాటు ఎరుపు రంగు ఆహారాల్లో అధికంగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌తో పోలిస్తే రెడ్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. ఈ ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారంపై నియంత్రణ ఏర్పడుతుంది. ఆహారం అధికంగా తినకుండా ఉంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.

షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..: ఇతర రైస్ వెరైటీలతో పోలిస్తే రెడ్ రైస్ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువ. ఈ అందువల్ల ఈ రైస్‌ను తింటే షుగర్ లెవల్స్ పెరగవు. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ రైస్‌ను నిరభ్యంతరంగా తినవచ్చు. పైగా ఈ రైస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి రెడ్ రైస్ ఎంతో మేలు చేస్తుంది. రెడ్‌రైస్‌లో అధికంగా ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. రెడ్ రైస్‌లో అనేక మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఈ రైస్‌లో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ఈ రైస్‌లో మాంగనీస్, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. కండరాలకు ప్రశాంతత లభిస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రెడ్ రైస్‌లో ఉండే ఫాస్ఫరస్ ఎముకలను బలంగా మారుస్తుంది. జింక్ కూడా ఈ రైస్‌లో అధికంగానే ఉంటుంది. ఇది ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. రెడ్ రైస్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ రైస్‌ను తింటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా రెడ్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# డాక్టర్లు, లాయర్లతో జనసురాజ్ జాబితా



పాట్నా: బిహార్ దంగల్ మొదలైంది. రెండు విడతల్లో నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అధికార జేడీఎస్, బీజేపీ, ప్రతిపక్ష మహాఘట్‌బంధన్(ఆర్జేడీ, కాంగ్రెస్ తదితరపార్టీలు) నువ్వా నేనా అన్నట్లు పోటీకి సిద్ధమవుతున్నాయి. ఓపీనియన్ పోల్స్ ఇరు పార్టీల మధ్య గట్టి పోటీ ఉంటుందని తెలిపాయి. ఈ నేపథ్యంలో పీకే(ప్రశాంత్ కిశోర్) పార్టీ జన్ సురాజ్ కీలకం కాబోతోంది. 10 శాతం ఓట్లు పొందే అవకాశం ఉందని ఒపీనియన్ పోల్స్ తెలిపాయి. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిశోర్ బలమైన అభ్యర్థులను బరిలో దించుతున్నారు. 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం జాతీయ స్థాయిలో ప్రధాన పార్టీల మధ్య సీట్ల పంచాయితీపై ఇంకా తుది ఒప్పందం కుదరలేదు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ, కాంగ్రెస్ నాయకత్వంలోని మహా ఘట్‌బంధన్ కూటముల్లో సీట్ల పంపిణీని చర్చిస్తూ తీవ్ర సమరసతలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా, చిరాగ్ పాశ్వాన్ నాయకత్వంలోని ఎల్.జె.పీ, జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హెచ్.ఏఎం పార్టీల డిమాండ్లు బీజేపీతో చర్చలను క్లిష్టతరం చేశారు. మహా ఘట్‌బంధన్‌లోనూ ఇదే పరిస్థితి. జన్ సురాజ్ పార్టీ కొత్త దిశ.

# అంతా గప్ చుప్.. ఆలోచనలో పడ్డ ఆశావాహులు

రాజాపేట: స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం కావడం పట్ల ప్రజలు ప్రభుత్వ వైఖరి పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రిజర్వేషన్లు ప్రకటించడంతో ఎన్నికల వేడి ఆశావహుల సందడి పెరిగి కోర్టు స్టేతో ఒక్క సారిగా గప్ చుప్ అయినది. రిజర్వేషన్లు సాధించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందా? కోర్టు చెప్పినట్టు పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తుందా? అనే సంశయంలో అభ్యర్థులు ఉన్నారు. మారితే కలిసి వస్తుందని కొందరు ఎదురు చూస్తుండగా పాత పద్ధతిలో కాకుండా ఇప్పుడు ఇచ్చిన రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలని మరికొందరు ఎదురుచూస్తున్నారు.

మరో మూడు నెలలు ఎదురు చూడాల్సిందేనా?: 20 నెలలుగా గ్రామ పాలన లేక అభివృద్ధి కుంటు పడినట్లు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే గ్రామాల అభివృద్ధి స్థానిక సంస్థల ఎలక్షన్లు నిర్వహించి గ్రామ పరిపాలకులైనటువంటి సర్పంచులను, ఎంపీటీసీలను, జడ్పీటీసీలను ఎన్నికల ద్వారా ఎన్నుకునే విధానాన్ని ప్రభుత్వం ఇప్పటివరకు నిర్ణయం తీసుకోకపోవడం ఒకవేళ తీసుకున్న కోర్టు స్టే విధించడం వలన ప్రజలలో ప్రభుత్వ వైఖరి పైన వ్యతిరేక భావం ఏర్పడుతుంది. గ్రామస్థాయిలో సర్పంచ్ లేకపోవడం వలన గ్రామ పరిపాలన కుంటుపడుతుంది. అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుంది. పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వలన గ్రామంలో స్పెషల్ అధికారుల పాలన ఉండడం వలన ఎవరు సక్రమంగా పనిచేయడం లేదు. ఏదైనా పనులు చేయాలి అని గ్రామ పంచాయతీ సెక్రటరీ అడిగితే నిధుల కొరత ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు ఏమీ రావట్లేదని తెలియజేస్తున్నారు. మండల, జిల్లా స్థాయి అధ్యక్షతన నిర్వహించే జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించకపోవడం వల్ల మండల, జిల్లా వ్యవస్థ అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రజలు, రాజకీయ నాయకులు ప్రభుత్వం పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ఎలక్షన్లు నిర్వహించి నట్లయితే ప్రభుత్వ పరంగా తీసుకునే ప్రతి కార్యక్రమాలను సజావుగా నిర్వహించినప్పుడు గ్రామాలు కానీ మండలం గానీ జిల్లా గానీ అభివృద్ధి చెందే అవకాశం ఉన్నట్లు విశ్లేషకులు సోషల్ మీడియాలో షేర్ చేసుకుంటున్నారు.

# ఆ ..ఆటో డ్రైవర్ కోటేశ్వరుడు

## సోషల్ మీడియా పోస్ట్‌తో షాక్

బెంగుళూరు, : సాధారణ ఆటో డ్రైవర్ కోట్లకు పడగలెత్తిన విషయం ఆశ్చర్యంకలిగిస్తోంది. ఒక ఆటో డ్రైవర్ మహా అయితే రూ.10 వేల నుంచిరూ.30 వేల వరకు సంపాదిస్తుంటాడు. ఇక కొన్నిసార్లు ప్యాసింజర్లు లేకపోతే ఆటోవాలా వరిస్థితి అంతంతే. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితుల్లో రోజంతా కష్టపడుతూ కుటుంబాన్ని అతికష్టం మీద పోషిస్తుంటారు. ట్రాఫిక్‌లో నానాఅవస్థలు పడుతూ, ప్యాసింజర్ల కోసం ఆరాటపడడడంలోనే రోజంతాగడిచిపోతుంది. ఇంటి ఖర్చులు, అప్పులు పోనూ చేతికి మిగిలేది అంతంతే. ఇక తెలుగు రాష్ట్రాల్లో అయితే చెప్పనక్కర్లేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలై నప్పటి నుంచి ఆటో నడుపుకునే వారి పరిస్థితి మరింత దిగజారింది. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి ఎన్నో సార్లు మొరపెట్టుకు న్నారు. ఇదిలా ఉంటే.. ఆటోలో ప్రయాణిస్తున్న ఓ ప్యాసింజర్‌కు వినూత్న అనుభవం ఎదురైంది. కార్పొరేట్ మేనేజర్ కంటే ఎక్కువగా ఆటో డ్రైవర్ డబ్బులు సంపాదిస్తున్నాడని తెలిసి ఒక్కసారిగా అవాక్క య్యాడు. కర్ణాటక రాజధాని బెంగుళూరుకు చెందిన ఆకాష్ ఆనందానీ అనే వ్యక్తి ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పోస్ట్ చూసి షాక్ తింటున్న యూజర్లు షేర్ చేయడంతో అది కాస్త వైరల్‌గా మారింది. ఆఫీస్ పనికోసం వెళ్తున్న ఆకాష్ ఆనందానీ, ఆటోలో బయల్దేరాడు. ఆటోవాలా పక్కన కూర్చొని ఆటో నడుపుతుండగా అతని చేతికున్న యాపిల్ వాచ్, ఎయిర్ పోడ్స్ చూసి ఒక్కసారిగా షాక్ అయ్యాడు. ఆటో డ్రైవర్‌కి యాపిల్ వాచ్ ఏంటని.. పూర్తి విషయాలు తెలుసుకుందామని అతనిని అడిగాడు. ఆటోడ్రైవర్ సమాధానాలు విని ఆ ప్యాసింజర్ ఒక్కసారిగా అవాక్కయ్యాడు. తనకు రూ.4-5 కోట్ల విలువచేసే రెండు ఇళ్లు ఉన్నాయని, వాటిని అద్దెకు ఇస్తే నెలకు రూ.2-3 లక్షల ఆదాయం వస్తుందని ఆటోవాలా చెప్పుకొచ్చాడు. అంతేకాదు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ కంపెనీలో భారీ పెట్టుబడి సైతం పెట్టినట్లు చెప్పాడు. వారం మొత్తం తాను ఆటో నడపనని.. కేవలం వారాంతంలో మాత్రమే తాను ఆటో నడుపుతానని చెప్పుకొచ్చారు. ఆటో డ్రైవర్ చెప్పిన విషయాలకు నివ్వెరపోయిన ఆ ప్యాసింజర్.. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అది కాస్త వైరల్ అయింది.

# స్ట్రాటజీ మార్చుకుంటూ..





కాకినాడ,,తెలంగాణ దిశ : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మౌనంగా ఉంటూనే తన పని చేసుకు పోతున్నట్లు కనిపిస్తుంది. ఎందుకంటే ఆయన ఆవేశాలకు లోనయి అనవసర రాజకీయ రచ్చకు కారణమవ్వదలచుకోలేదు. కూటమిలో మిత్రపక్షంగా ఉన్న తమ పార్టీ బలోపేతమయిదే వాళ్లే దిగి వస్తారన్న అంచనాలో పవన్ కల్యాణ్ ఉన్నారు. మరొకవైపు స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతుండటంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా ఉంటే తప్ప తాము కోరినన్ని స్థానాలు సాధించే అవకాశం లేదని ఆయన గ్రహించినట్లుంది. ఇలాగే ఉంటే ఆ 21 నియోజకవర్గాలకే తమను వచ్చే ఎన్నికలకు కూడా పరిమితం చేసే ప్రమాదం లేకపోలేదన్న సంకేతాలు ఆయనకు అందాయని అంటున్నారు. జగన్ ను ఏ ఎన్నికల్లోనైనా ఎదుర్కొనాలంటే కూటమి బలంగా ఉండాలి. కలసి ఉండాలి. మిత్ర ధర్మాన్ని అందరూ పాటించాల్సిందేనని పవన్ కల్యాణ్ నమ్ముతున్నారు. అందుకోసమే మాటల్లో కాకుండా చేతల్లో చూపించినప్పుడే తమకు విలువ ఉంటుందని భావించి ఇక నేరుగా రంగంలోకి దిగనున్నారు. గత ఎన్నికల్లో కేవలం 21 నియోజకవర్గాలకు మాత్రమే జనసేన పోటీ చేసి అన్నింటిలో విజయం సాధించింది. రెండు పార్లమెంటు నియోజక వర్గాల్లోనూ గెలిచింది. అయితే అదే మాషా ప్రకారం తమపార్టీకి నామినేటెడ్ పదవులు దక్కుతుండటంతో జనసైనికుల్లో కొంత అసహనం ఏర్పడింది. జనసైనికులు అనేక నియోజకవర్గాల్లో పదవులు దక్కలేదన్న అసంతృప్తితో ఉన్నారు. . ఇది గమనించిన పవన్ కల్యాణ్ పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నా రు. అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా పవన్ కల్యాణ్ పర్యటనలు సాగనున్నాయి. జిల్లాల పర్యటన షెడ్యూల్ ఉపముఖ్యమంత్రి కార్యాలయం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం వెళ్లనున్న పవన్‌కల్యాణ్ అస్వస్థతకు గురైన విద్యార్థుల గురుకుల పాఠశాలను పరిశీలించనున్నారు. విద్యార్థినులతో మాట్లాడతారు. రేపు పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తారు. జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశమవుతారు. ఉప్పాడ మత్స్యకారులతో సమావేశం కానున్నా రు. తర్వాత ప్రకాశం జిల్లాలోనూ పవన్ పర్యటన ఉండనుంది. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో బొండా ఉమామహేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను పెద్దగా పట్టించుకోకపోయినా, తన సోదరుడు చిరంజీవిపై నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు మాత్రం ఒకింత మనస్థాపానికి గురి చేశాయంటున్నారు. అయితే తన నిర్ణయం కూటమి ఐక్యతను దెబ్బతీస్తుందని భావించి మౌనంగా ఉన్నారని అంటున్నారు. చంద్రబాబు నాయుడు తన ఇంటికి వచ్చి పరామర్శించి వెళ్లడం ఓకే గాని, కనీసం సభలో చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలను బాలకృష్ణ చేత వెనక్కు తీసుకునేలా చేయలేకపోయారన్న అసంతృప్తి ఆయనలో స్పష్టంగా కనిపిస్తుందని పార్టీ నేతలే చెబుతున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బయటపడటం భావ్యం కాదని, ఆలోచించి తీసుకోవా ల్సిన నిర్ణయం కావడంతో ఆయన మౌనంగా ఉన్నారంటున్నారు జనసేన నేతలు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ఎస్ఎన్ వర్మకు గన్ మెన్ లు కేటాయించ డంతో పాటు తన నియోజకవర్గంలోనే తనకు ఇబ్బందులు టీడీపీ వల్లనే కలుగుతున్నాయని ఆయన గట్టిగా భావిస్తున్నారు. పిఠాపురంలో తనకు వైసీపీ శత్రువు కాదని, ఇప్పుడు టీడీపీ నేతలే శత్రువులగా తయారయ్యారన్న భావనలో పవన్ ఉన్నట్లు కనపడుతుందని చెబుతు న్నారు. అయితే ఎవరి పార్టీ నిర్ణయం వాళ్లది. అందుకే ఒకరి పార్టీ విషయంలో మరొకరు వేలు పెట్టడం సరికాదన్న అభిప్రాయంలో పవన్ కల్యాణ్ మాట్లాడటం లేదని జనసేనకు చెందిన కీలక నేత ఒకరు అన్నారు.

భవిష్యత్ లో మరింతగా ముదిరితే అప్పుడు నేరుగా చంద్రబాబు వద్దనే పంచాయతీని పెట్టి తేల్చుకోవాలన్న అభిప్రాయంతో పవన్ కల్యాణ్ ఉన్నారని తెలిసిందిజనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతోనే ఆయన భేటీలు జరగనున్నాయి. గ్రౌండ్ లెవెల్ లో నాయకత్వం బలహీనంగా ఉంటే కూటమిలోని పార్టీలు కూడా తమను ఆడించే అవకాశముందని భావించిన పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటనలను ఎంచుకుంటున్నట్లు కనపడుతుంది.

# గుంపులుగా శునకాలు..

# భయపెడుతున్న జనాలు


## పట్టించుకోని అధికారులు





**రాయపోల్,తెలంగాణ దిశ :**వాడవాడల్లా కుక్కలు గుంపులుగా తిరుగుతూ జనాన్ని భయపెడుతున్నాయి. దీంతో రోడ్లపై తిరగాలంటేనే ప్రజలు, ప్ర యాణికులు జంతుకుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో కుక్కల బెడద నెలకొన్నది. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో రోడ్డుపై నిత్యం కుక్కలు గుంపులు గుంపులుగా ఉండి వాహనాల రాకపోకలకు, ప్రజలకు ఇబ్బందిగా మారింది. మటన్ షాపులు, చికెన్ దుకాణాలతోపాటు ఫంక్షన్ హాల్ ఉండ డంతో కుక్కల బెడదా మరింత తీవ్రంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. గతంలో కుక్కలు కాటు వేసి హాస్పిటల్ పాలైన ఘటనలు అనేకం ఉన్నాయి. మండలంలోని మొత్తం 19 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రతి గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. అన్ని గ్రామాల్లో దాదాపు 3 వేల కుక్కలు ఉంటాయని ప్రజలు చెబుతున్నారు. శునకాలు ఎక్కడపడితే అక్కడ గుంపులు గుంపులుగా ఉండడంతో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల వెళ్లాలంటే విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. కుక్కలు ఎప్పుడు తమపై దాడి చేస్తాయో అని భయపడుతున్నారు. మటన్ చికెన్ వ్యర్థపదార్థాలు వేస్తూ ఉండడంతో తినడానికి అక్కడికి చేరిపోయి కుక్కలు రెచ్చిపోతున్నాయి. పాఠశాలల ప్రధాన కుడళ్లు, రహదారులు కల్వర్టులు, వంతెనల వద్ద సేద తీరుతూ భయాందోళనలను కలిగిస్తున్నాయి. యజమా నులు కుల్లిన వ్యర్థ పదార్థాలు వంతెనలు, కల్వర్టులు, కుంటలు తదితర వాటిలో వదిలిపెడుతున్నారు. దీంతో దారి వెంట వచ్చే పాదాచారులు, వాహనాదారులు కుక్కల భయంతో వనికి పో తున్నారు. కొన్నిచోట్ల కుక్కలు వాహనాదారుల వెంటపడి తరుము తూ ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. వాటి నుంచి తప్పించుకునే క్రమం లో వాహనాల స్పీడు పెంచుతూ అదుపుతప్పి ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. గ్రామాల్లో కుక్కల బెడద లేకుండా చేయాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తెలంగాణలో మరో టెట్ నోటిఫికేషన్




**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పరీ క్షకు సంబంధించిన నోటిఫికేషన్ వచ్చే నెల లో విడుదల కానుంది. సుప్రీంకోర్టు తాజా తీర్పు కారణంగా.. ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న ఉపాధ్యాయులు (ఇన్-సర్వీస్ టీచర్లు) కూడా టెట్‌లో అర్హత సాధించడం తప్పనిసరి కానుంది. ప్రమోషన్స్‌కు కూడా టెట్ అర్హ తను విధిగా చేయాలని విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్ర తిపాదనలు పంపారు. 45 వేల మందికి పైగా ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు ఈ టెట్ పరీక్ష రాయడానికి సమాయ త్తం అవుతు న్నారు. తెలంగాణ రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ నవంబర్ నెలలో విడుదలయ్యే అవకా శం ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన కీలకమైన తీర్పు నేపథ్యంలో ఈసారి టెట్ నిర్వహణకు సంబంధించిన జీవోలో ముఖ్యమైన మార్పులు చేయనున్నారు. ఈ పరీక్ష నిర్వహణకు విద్యాశాఖాధికారులు సన్నా హాలు చేస్తున్నారు. గతంలో 2011 సంవత్సరం తర్వాత ఉద్యోగంలో చేరే వారికి మాత్రమే టెట్ అర్హత తప్పనిసరి అనే నిబంధన ఉండేది. కానీ.. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో ఈ నియమం మారింది. ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న ఉపాధ్యాయులు (ఇన్-సర్వీస్ టీచర్స్) కూడా టెట్‌లో అర్హత సాధించడం తప్పనిసరి కానుంది. న్యాయస్థానం ఆదేశాల మేరకు.. ప్రస్తుతం ఉన్న టెట్ జీవోలో సవరణలు చేయాల్సి ఉంది. ఉద్యోగ ప్రమోషన్లకు కూడా టెట్ అర్హత విధిగా ఉండాలనే అంశాలను కొత్త జీవోలో పొందుపర చాలని పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. ఈ మార్పుల కారణంగా.. ప్రమోషన్స్ కోసం పోటీ పడే ఉపాధ్యాయులు సహా సుమారు 45 వేల మందికి పైగా ఇన్-సర్వీస్ టీచర్లు రాబోయే రెండేళ్లలో టెట్‌లో తప్పనిసరిగా క్వాలిఫై కావాల్సి ఉంటుంది. ప్రమోషన్లకు దరఖాస్తు చేసుకునే వారిని కలిపితే ఈ సంఖ్య 60 వేల వరకు చేరే అవకాశం ఉంది.

వీరంతా రాబోయే పరీక్షకు సమాయత్తం అవుతున్నారు. గతంలో టీఆర్ఎస్ పాలనలో పదేళ్లలో కేవలం నాలుగు సార్లు మాత్రమే టెట్ జరిగింది. వాస్తవానికి.. నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం రెండు సార్లు ఈ పరీక్షను నిర్వహించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంచేపట్టిన తర్వాత.. సీఎం రేవంత్ రెడ్డి ఏటా రెండు సార్లు విధిగా టెట్ నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యాశాఖ ఈ సంవత్సరం ఇప్పటికే రెండు సార్లు టెట్ నిర్వహించగా.. తాజాగా వచ్చే నెలలో నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించింది ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై విద్యాశాఖ రివ్యూ పిటిషన్ వేయాలని నిర్ణయించినప్పటికీ.. టెట్ నోటిఫికేషన్ ప్రక్రియ మాత్రం ప్రణాళిక ప్రకారం వచ్చే నెల విడుదల చేస్తామని అధికారులు స్పష్టం చేశారు

# విన్నపాలు వినవలె

## కైకలూరును కృష్ణాలో కలపండి

**విజయవాడ,తెలంగాణ దిశ :**ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని ప్రజలు కోరుతున్నారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు కృష్ణా జిల్లాలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఏలూరు జిల్లాలో ఉండటం వల్ల నీటి సమస్యలు వస్తున్నాయని, పాలన సరిగా జరగడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన మరోసారి తెరపైకి వచ్చింది.. రాష్ట్ర ప్రభుత్వం మంత్రులతో కమిటీని నియమించడంతో పలు డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. కొత్త జిల్లాల ఏర్పాటు, పేర్ల మార్పులు, సరిహద్దులు మార్పులు, రెవెన్యూ డివిజన్ల అంశాలు పరిశీలించాలని రిక్వెస్ట్‌లు వస్తున్నాయి. తాజాగా కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని ప్రజలు కోరుతున్నారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు కృష్ణా జిల్లాలో కలవాలని ప్రజలు కోరుతున్నారు. ముదినేపల్లి మండలం గుడివాడకు దగ్గరగా ఉండటంతో ఆ ప్రాంత ప్రజలు కృష్ణా జిల్లాలో కలపాలని మొదటి నుండి కోరుతున్నారు. మిగిలిన మూడు మండలాల ప్రజలు కూడా ఇదే డిమాండ్ చేస్తున్నారు. రైతులు కూడా కృష్ణా జిల్లాలో కలపాలని అడుగుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం మళ్లీ జిల్లాల విభజన చేస్తుండటంతో ప్రజల ఆశలు చిగురించాయి. కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలిపితే తమకు మేలు జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు.కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాల పునర్విభజన కమిటీ సభ్యుడైన మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. అంతేకాకుండా, ఆయనకు రాతపూర్వకంగా లేఖ కూడా పంపించారు. ప్రజల కోరిక మేరకు, ఎమ్మెల్యే సిఫార్సు ఉండటంతో ప్రభుత్వం కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలుపుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్. ప్రభుత్వం కచ్చితంగా కైకలూరు నియోజక వర్గాన్ని కృష్ణా జిల్లాలో విలీనం చేస్తుంది అన్నారు.కైకలూరు నియోజకవర్గాన్ని ఏలూరులో విలీనం చేయడంతో నీటి సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కృష్ణా జిల్లాలో నీటి వనరులు ఉండగా, కైకలూరును ఏలూరులో కలపడం వల్ల నీటి కోసం ఇబ్బందులు వస్తాయని అంటున్నారు. కృష్ణా నది నుండి కైకలూరులోని నాలుగు మండలాలకు నీరు రావాల్సి ఉంది. రెండు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే నీరు అందుతుంది. కైకలూరు శివారు ప్రాంతం కావడంతో నీటి ఇబ్బందులు తప్పవని ప్రజలు అంటున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో తాగడానికి నీరు కూడా దొరకదని భయపడుతున్నారు. ప్రస్తుతం నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు చెబుతున్నారు. కృష్ణా నది నుండి కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని అన్ని కాల్వలకు నీరు రావాలని ఉంది.కైకలూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాలన సరిగా జరగడం లేదు అనే విమర్శలు ఉన్నాయి. అధికారులు ఇక్కడ పనిచే యడానికి ఇష్టపడటం లేదట. దీనికి కారణం ఏలూరు జిల్లాలో ఉండటం. బదిలీ అయితే కృష్ణా జిల్లాలోని కుటుంబానికి దూరంగా ఉండాల్సి వస్తుందని అధికారులు భావిస్తున్నారట. దీంతో కైకలూరును కృష్ణా జిల్లాలో కలపాలని కోరుతున్నారు. ఈ సమస్యను ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందో చూడాలి. ఈ విషయం కమిటీ దృష్టికి రాగా.. ప్రభుత్వం దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# సినిమా..

## తనూజ మోసానికి అంతా షాక్..


## ఆమెతో బ్యాండ్ కట్టించుకోవడం వెనక కారణం ఇదే..!



బిగ్‌బాస్ 9 తాజా ఎపిసోడ్‌లో దోస్తీకీ, ద్రోహానికీ మధ్య లైన్ పూర్తిగా బ్లర్ అయిపోయింది. శాశ్వత శత్రువులు–శాశ్వత మిత్రులు అన్నది ఈ షోలో ఉండదన్న మాటను మరోసారి రుజువు చేస్తూ, గేమ్‌లో ముందుకు వెళ్లాలంటే ఎవర్నైనా త్యాగం చేయాల్సిందేనని తేలిపోయింది. తాజాగా జరిగిన కెప్టెన్సీ టాస్క్‌లో తనూజ తీసుకున్న డెసిషన్ హౌస్‌మేట్స్‌ను షాక్‌కు గురిచేసింది. టాప్ 2లో ఉన్న తనూజ, కళ్యాణ్‌లలో ఒకరిని సేవ్ చేసే ఛాన్స్ బిగ్‌బాస్ ఇచ్చినప్పుడు.. తనూజ ఒక్క మాట అడగగానే కళ్యాణ్‌ను సేఫ్ చేసి, తానే డేంజర్ జోన్‌లోకి వెళ్లింది. దీని వెనక కథేంటో తాజాగా బయటపడింది. తనూజ అమాయకత్వాన్ని వాడుకున్న కళ్యాణ్, ముందే మాట్లాడుకున్నట్టు తాను సేఫ్ అవుతానని మాట తీసుకున్నాడని తనూజ చెప్పింది. అయితే దీన్ని దివ్య, ఇమ్మూ, భరణి జీర్ణించుకోలేకపోయారు. "ఇది సరైన నిర్ణయం కాదు.. ముందు మాట ఇచ్చినట్టు నువ్వు గేమ్ ప్లే చేయకూడదు" అంటూ మండిపడ్డారు. డేంజర్ జోన్ నుంచి బయట పడే "ఫైట్ ఫర్ సర్వైవల్" టాస్క్‌లో తనూజకి భరణి పూర్తి సపోర్ట్ చేశాడు. చివరకు తనూజ గెలిచి డేంజర్ జోన్ నుంచి సేఫ్ అయింది. గెలిచిన తర్వాత తనూజను భుజాలపై మోసుకెళ్లి మరీ ఆనందం వ్యక్తం చేశాడు భరణి. దివ్య కూడా కొంత సపోర్ట్ చేసింది. "కనుక్కోండి చూద్దాం" అనే టాస్క్‌లో తనూజ తన 'చెల్లి'గా భావిస్తున్న దివ్య లైట్ ఆఫ్ చేసి, ఆమెను ఆట నుంచి తొలగించడంతో దివ్య షాక్ అయ్యింది. నమ్మిన వాళ్ల నుంచే మోసం ఎదురవడం చాలా బాధగా ఉందని దివ్య కామెంట్ చేసింది. ఈ వ్యవహారం తనూజ మీద నమ్మకాన్ని తగ్గించింది. తనూజ ఫైనల్స్‌కి వచ్చినా.. కెప్టెన్సీ రేసులో కళ్యాణ్‌ను సెలెక్ట్ చేశారు డేంజర్ జోన్‌లో ఉన్న హౌస్‌మేట్లు. అంతేగాక, తన 'విలన్'గా భావించిన దివ్య చేతుల మీదుగానే బ్యాండ్ కట్టించుకోవడం కళ్యాణ్ ప్లాన్‌లో భాగం అని శ్రీజ వెల్లడించింది. ఈ గేమ్ తర్వాత దివ్య, భరణి, ఇమ్మూ అందరూ తనూజ గేమ్ ప్లే పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. తనూజ ప్రస్తుతంగా కళ్యాణ్ వైపు పూర్తిగా మొగ్గు చూపుతోంది. అయితే ఇది ఆమెకు బెనిఫిట్ అవుతుందా? లేక రివర్స్ అవుతుందా? అనేది మిగిలిన రోజుల్లో తేలనుంది. బిగ్‌బాస్ హౌస్‌లో నమ్మకం తాత్కాలికం.. గేమ్ పర్మనెంట్! తనూజ నిర్ణయాలు పట్ల ప్రస్తుతం ఉన్న రియాక్షన్లు, భావోద్వేగాలు గేమ్ నడుస్తున్నంతకాలం గుర్తుండేలా కనిపిస్తున్నాయి. మొత్తానికి ఈ వారం కళ్యాణ్ కెప్టెన్ కావడంతో బిగ్‌బాస్ అభినందనలు తెలిపాడు. అయితే రాము తన చేతికి ఉన్న బ్యాండుని తీసుకొచ్చి కళ్యాణ్‌కి కట్టడానికి వస్తే వద్దు.. దివ్య చేతుల మీదుగా కట్టించుకుంటానని చెప్పాడు. అందుకు కారణం ఆమె కళ్యాణ్‌ని వరస్ట్ ప్లేయర్ అని అన్నది కాబట్టి ఇప్పుడు ఆమె చేతే కెప్టెన్ బ్యాండ్ కట్టించుకున్నాడు.

## "ఫౌజీ" తో మళ్లీ బిగ్ స్క్రీన్‌ను షేక్ చేయనున్న ప్రభాస్

## రిలీజ్ డేట్ ఫిక్స్ చేసినట్టేనా?






టాలీవుడ్‌స్టార్ హీరో ప్రభాస్ ప్రస్తుతం వరుస భారీ చిత్రాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆయన నటిస్తున్న కొత్త ప్రాజెక్ట్ 'ఫౌజీ' టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా, ఒక పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. దేశభక్తి, యుద్ధం, త్యాగంఅనే అంశాల చుట్టూ తిరిగే ఈ కథ, రెండో ప్రపంచ యుద్ధ నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన 60% చిత్రీకరణ పూర్తయినట్లు సమాచారం. ప్రభాస్‌కు సంబంధించిన కీలక సన్నివేశాల్ని చిత్రీకరించేందుకు ఇంకా 35 రోజుల షూటింగ్ మిగిలి ఉందని టాక్. సినిమాకు 'ఫౌజీ' అనే పేరు పరిశీలనలో ఉన్నప్పటికీ, త్వరలోనే అధికారికంగా టైటిల్‌ను ప్రకటించే అవకాశం ఉంది. ఈ సినిమాలో ప్రభాస్ బ్రిటిష్ ఆర్మీ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఎమోషనల్ టచ్‌కు ప్రాధాన్య తనిచ్చే దర్శకుడైన హను రాఘవపూడి స్టైల్‌కు ప్రభాస్ యాక్షన్ ఇమేజ్ కలిస్తే, ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని అందించనున్నట్లు ఇండస్ట్రీలో భావిస్తున్నారు. 'ఫౌజీ' సినిమాను 2026 ఆగస్టు 15 – స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదల చేయాలనే లక్ష్యంతో బృందం ప్రణాళికలు రచిస్తోంది. ఈ సినిమాలో మిథున్ చక్రవర్తి, జయప్రద, అనుపమ్ ఖేర్ వంటి సీనియర్ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అంతేకాకుండా, కథానాయికగా ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ఇమాన్వి నటిస్తున్నారు. సినిమాకు సంబంధిం చిన సెట్ వర్క్, ఆర్ట్ డైరెక్షన్, కాస్ట్యూమ్స్ అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందించబడుతున్నాయి. సైనిక నేపథ్యాన్ని బట్టి యాక్షన్ సన్నివే శాలు, విజువల్ ఎఫెక్ట్స్ కూడా గ్రాండ్‌గా ఉంటాయని సమాచారం. సినిమా కథాభాగం విస్తృతంగా ఉండటంతో, నిర్మాతలు ఈ సినిమాను సిరీస్‌గా తీసుకెళ్లే ఆలోచనలో ఉన్నారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించి 'ఫౌజీ'కి ప్రీక్వెల్ చేసే స్కెచ్ కూడా సిద్ధమవుతోందన్న టాక్ వినిపిస్తోంది. ఇది అధికారికమైతే, ప్రభాస్ ఫ్యాన్స్‌కి ఇది నిజంగా డబుల్ ఫెస్టివల్ అని చెప్పొచ్చు. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న మరో భారీ చిత్రం "ది రాజాసాబ్" కూడా ఫినిషింగ్ స్టేజ్లో ఉంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా 2026 సంక్రాంతికి అంటే జనవరి 9న విడుదల కాబోతోంది. అలాగే ప్రభాస్ చేతిలో సలార్ 2, స్పిరిట్, కల్కి 2 వంటి మరిన్ని భారీ ప్రాజెక్ట్స్ ఉన్నాయి.

## బిజినెస్ మ్యాన్‌తో త్రిష పెళ్లి.. క్లారిటీ ఇచ్చిన చెన్నై చంద్రం




సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష ఇటీవల పెళ్లి వార్తలలో హాట్ టాపిక్ అయిన విషయం తెలిసిందే.. తన తోటి హీరోయిన్స్ అందరు పెళ్లి చేసుకుంటున్నా త్రిష మాత్రం సింగిల్‌గానే ఉంటూ సినీ కెరీర్‌ను విజయవంతంగా కొనసాగిస్తుంది. నాలుగు పదుల వయసు దాటిన తర్వాత కూడా గ్లామర్‌తో అలరిస్తుంది. అయితే ఇటీవల చండీగఢ్‌కు చెందిన ఓ వ్యాపారవేత్తతో త్రిష వివాహం ఫిక్స్ అయిందంటూ సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేశాయి. తల్లిదండ్రుల ఒప్పందంతో ఈ బంధం దాదాపు ఖరారయ్యిందని, త్వరలోనే పెళ్లికి సిద్ధమవుతు న్నారన్న రూమర్లు చక్కర్లు కొట్టాయి. ఈ వార్తలపై చివరికి త్రిష స్పందించాల్సి వచ్చింది. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పెట్టిన పోస్ట్‌లో, "నా కోసం నా జీవితాన్ని ప్లాన్ చేస్తున్న వారిని నేనెప్పుడూ ప్రేమిస్తానండి. ఇప్పుడు నా హనీమూన్ షెడ్యూల్ కూడా చెబుతారేమోనని వేచి చూస్తున్నా" అంటూ సెటైరిక్‌గా రియాక్ట్ అయ్యారు. దీనితో త్రిష పెళ్లి వార్తల్లో నిజం లేదన్నది స్పష్టమైంది. ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, ఫ్యాన్స్ తమ అభిమాన నటి పోస్ట్‌కి స్టన్నింగ్ కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2015లో త్రిషకు ప్రముఖ వ్యాపారవేత్త వరుణ్ మణియన్‌తో నిశ్చితార్థం జరిగిన విషయం తెలిసిందే. కానీ కొన్ని కారణాల వల్ల ఆ నిశ్చితార్థం రద్దయింది. పెళ్లి తర్వాత సినిమాలు చేయడంపై అభిప్రాయ భేదాలు తలెత్తడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నారనే టాక్ అప్పట్లో నడిచింది. టాలీవుడ్‌లో వరుస సినిమాలతో ముందుకెళున్నారు. తెలుగులో మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'విశ్వంభర' సినిమాలో నటిస్తున్నారు. వశిష్ట్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సోషియో–ఫాంటసీ చిత్రంలో ఆమె ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. అలాగే సూర్య హీరోగా నటిస్తున్న 'కరుప్పు' సినిమాలో కూడా త్రిష లీడ్ రోల్ చేస్తున్నారు. ఈ సినిమా కోసం ఆమె ఆర్.జె. బాలాజీ డైరెక్షన్‌లో పనిచేస్తున్నారు. 42 ఏళ్ల వయసులోనూ త్రిష సినిమాల్లో తన హవాను కొనసాగిస్తుండటం అభిమానులకు గర్వకారణంగా మారింది.

## విజయ్ దేవరకొండ కొత్త సినిమా లాంఛనంగా ప్రారంభం



విజయ్ దేవరకొండ అభిమానులకు గుడ్ న్యూస్! 'కింగ్డమ్' మూవీ తర్వాత కొంత గ్యాప్ తీసుకున్న విజయ్ దేవరకొండ, తన తదుపరి సినిమాను లాంఛనంగా ప్రారంభించాడు. దిల్ రాజు నిర్మాణంలో, 'రాజావారు రాణిగారు' ఫేమ్ రవి కిరణ్ కోలా దర్శకత్వంలో ఈ ప్రాజెక్ట్ తెరకెక్కనుంది. మాస్ యాక్షన్, రూరల్ డ్రామా నేపథ్యంలో రూపొందనున్న ఈ చిత్రం ప్రారంభ వేడుక శనివారం హైదరాబాద్‌లో సైలెంట్‌గా జరిగింది. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచే అంచనాలు నెలకొన్నాయి. "కత్తి నేనే.. నెత్తురు నాదే.. యుద్ధం నాతోనే.." అనే పంచ్ లైన్‌తో, కత్తి పట్టుకున్న రక్తంతో తడిచిన చేయి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఇప్పటికే విడుదల చేసి ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచారు. సినిమా రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో నడవనుందని విజయ్ గతంలో వెల్లడించాడు. ఈ సినిమా ఓపెనింగ్ ఈవెంట్‌కి మూవీ యూనిట్ అంతా హాజరవగా, అక్కడ నుంచి లీకైన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రత్యేకంగా ఈ ఈవెంట్‌కి కీర్తి సురేష్ హాజరుకావడం, ఈ సినిమాలో ఆమెనే హీరోయిన్ అని గట్టి సంకేతాలు ఇస్తోంది. గతంలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా ఉండనుందని రూమర్లు రాగా,ఇప్పుడు ఈ పిక్‌తో క్లారిటీ వచ్చినట్టే అని అంటున్నారు. స్క్రిప్ట్ వర్క్ పూర్తైన నేపథ్యంలో త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. విజయ్ దేవరకొండ మాస్ మేనరిజం, బాడీ లాంగ్వేజ్‌కి తగ్గట్టు మరోసారి పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో కనపించనున్నారని టాక్. ఇక కీర్తి సురేష్ వంటి టాలెంటెడ్ నటితో ఈ జోడీ ఫ్రెష్ ఫీల్ ఇవ్వడంతో పాటు సినిమా క్రేజును పెంచుతోంది. 'లైగర్', 'ఖుషి' లాంటి సినిమాల తర్వాత విజయ్ దేవరకొండకు సరైన హిట్ దక్కలేదు. అయితే ఈసారి దర్శకుడు, కథతో పాటు బలమైన టెక్నికల్ టీమ్‌ను రెడీ చేసినట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్‌తో విజయ్ మళ్లీ ఫామ్‌లోకి వస్తాడా? అన్న ఆసక్తికర ప్రశ్నకు సమాధానం త్వరలోనే లభించనుంది. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ మూవీపై అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.



## లక్‌కోసం ఎదురు చూస్తున్న కృతిశెట్టి

తొలి సినిమాతోనే తెలుగులో గ్రాండ్ సక్సెస్ అందుకున్న భామల్లో ఒకరు కృతిశెట్టి. ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. అద్భుతమైన నటనతో కుర్రకారు మనసు దోచేసిన కృతిశెట్టి ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు మాత్రం కృతిశెట్టికి నిరాశనే మిగిల్చాయని చెప్పాలి.

కృతిశెట్టి హీరోయిన్‌గా నటించిన కస్టడీ, మనమే, ది వారియర్, మాచెర్ల నియోజకవర్గం సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఈ వరుస ఫెయిల్యూర్స్ టాలీవుడ్‌లో కృతిశెట్టి ప్రయాణంపై ప్రభావం చూపించాయి. అయితే ఇక చేసేదేమి లేక తమిళంలో తన లక్‌ను పరీక్షించుకోవాలనుకున్నకృతిశెట్టి అక్కడ మూడు సినిమాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పాపులర్ యాక్టర్లతో సినిమాలు చేసి.. షూటింగ్స్ పూర్తి చేసినా పలు కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చా యి. తీవ్ర నిరాశలో ఉండిపోయిన కృతిశెట్టి అభిమానుల కోసం వరుసగా ఆ సినిమాలు విడుదలకు రెడీ అయ్యాయి. పై మూడు సినిమాలు ఒకేసారి ఒకే నెలలో విడుదలకు ముస్తాబవుతున్నాయి. ఈ మూడు ప్రాజెక్టులు కూడా డిసెంబర్ నెలలోనే రిలీజ్ కాబోతుం డటం విశేషం.కృతిశెట్టి కార్తీతో కలిసి నటిస్తున్న వా వాథియార్, ప్రదీప్ రంగనాథన్ లవ్ ఇన్సూరెన్స్, రవిమోహన్ సినిమాలు డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. చాలా కాలంగా సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న కృతిశెట్టికి ఈ డిసెంబర్ అయినా కలిసి రావాలని కోరుకుంటున్నారు అభిమానులు, ఫాలోవర్లు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215